# పల్లె వెలుగు


తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ పేజీలు : 8 సంపుటి : 13 - సంచిక 172 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ ఆదివారం 03- 11 - 2024 వెల-2


### డబ్ల్యూటీసీలో రికార్డు నమోదు చేసిన రవీంద్ర జడేజా





# రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన సీఎం

విశాఖ జిల్లాలో చంద్రబాబు పర్యటన

రుషికొండ చేరుకున్న సీఎం

రుషికొండ భవనాల లోపలికి వెళ్లి చూసిన చంద్రబాబు

ముఖ్యమంత్రికి వివరాలు తెలిపిన గంటా శ్రీనివాసరావు, అధికారులు



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిసారిగా విశాఖ రుషికొండ ప్యాలెస్ సముదాయంలో పర్యటించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ నిర్మించిన భవనాలను చంద్రబాబు నేడు పరిశీలించారు. ఈ మధ్యాహ్నం అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెంలో రోడ్డుపై గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు... అనంతరం విశాఖలోని రుషికొండ చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెంట మంత్రి కందుల దుర్గేశ్, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే

-మిగతా 2లో

### చైత్రయాత్రలా సాగిన మంత్రి లోకేశ్ పెట్టుబడుల యాత్ర!

బ్రాండ్ ఏపీ అమెరికా టూర్ గ్రాండ్ సక్సెస్

పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపిన యువ కెరటం

వారం రోజుల పాటు అమెరికాలో పర్యటించిన మంత్రి లోకేశ్


100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో మంత్రి వరుస భేటీలు



రాష్ట్రంలో దారితప్పిన పారిశ్రామిక రంగాన్ని గాడిన పెట్టేందుకు మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి పెట్టుబడిదారుల్లో నూతనోత్సాహం నింపుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడానికి వారం రోజులపాటు యువనేత లోకేశ్ చేపట్టిన అమెరికా

-మిగతా 2లో

### పదండి.. కార్తీకంలోకి..



### కాలుష్య కోరల్లో భాగ్యనగరం..



### అయ్యప్ప భక్తులకు ఉచితంగా లైఫ్ ఇన్సూరెన్స్... కేరళ సర్కారు కీలక నిర్ణయం

అయ్యప్ప దీక్షల సీజన్ ప్రారంభం

అయ్యప్ప భక్తుడు శబరిమల యాత్రలో మరణిస్తే రూ.5 లక్షలు చెల్లింపు

మృతదేహాన్ని స్వస్థలానికి తరలించే బాధ్యత తీసుకోనున్న ప్రభుత్వం

2లో

### కోదాడ వద్ద ప్రైవేటు బస్సును ఢీకొన్న ఆర్టీసీ

30 మందికి గాయాలు


జాతీయ రహదారిపై కోదాడ వద్ద ఘటన

ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళుతుండగా ప్రమాదం

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రుల తరలింపు

2లో






ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే పట్టభద్రుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న గొట్టిపాటి రవికుమార్ జిల్లాలో పార్టీ నేతలతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు నీటి సంఘాల ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఎన్నికల సన్నద్ధతపై సమావేశంలో చర్చించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు దిశగా ముందుకెళ్తోందన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్లాలనేదానిపై చర్చించామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వ నాశనమైందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు సమస్యలు ఉన్నాయని, అలాగే జిల్లాలో రోడ్ల సమస్య ఉందని ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయంగా, అభివృద్ధి పరంగా ముందుకు వెళ్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రహదారుల మరమ్మతులు క్రమం తప్పకుండా చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయ్యాయన్నారు.

-మిగతా 2లో

### మెగాస్టార్ చిరంజీవిని కలిసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి...

చిరంజీవి నివాసానికి విచ్చేసిన కిషన్ రెడ్డి

మిత్రుడికి సాదర స్వాగతం పలికిన చిరంజీవి

పరస్పరం దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్న చిరంజీవి, కిషన్ రెడ్డి



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మంచి మిత్రులన్న సంగతి తెలిసిందే. తాజాగా, కిషన్ రెడ్డి హైదరాబాదులో చిరంజీవి నివాసానికి వెళ్లారు. ఇరువురు పరస్పరం దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తన నివాసానికి వచ్చిన సందర్భంగా కిషన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి చిరంజీవి సాదర స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించారు. అనంతరం, మిత్రులిద్దరూ కాసేపు ముచ్చటించుకున్నారు.

చిరంజీవి గతంలో యూపీఏ ప్రభుత్వంలో టూరిజం శాఖ మంత్రిగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. కిషన్ రెడ్డి కూడా గత టర్మ్ లో టూరిజం శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ ఏడాది చిరంజీవిని కేంద్రం పద్మవిభూషణ్ పురస్కారంతో గౌరవించగా... చిరంజీవిని కిషన్ రెడ్డి స్పెషల్ గా ఇంటర్వ్యూ చేశారు. ఈ ఇంటర్వ్యూ ఫ్యాన్స్ పరంగా దూసుకుపోయింది.

### ఝార్కండ్‌లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపు కీలకం: భట్టివిక్రమార్క

ఈరోజు రాంగఢ్ నియోజకవర్గంలో పర్యటించిన భట్టివిక్రమార్క

దుల్మి, చిత్తార్పూర్, గోలాస్ బ్లాక్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భట్టివిక్రమార్క

కాంగ్రెస్ గెలుపుతోనే రాజ్యాంగ పరిరక్షణ ఉంటుందన్న డిప్యూటీ సీఎం




ఝూర?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపు కీలకమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భట్టి విక్రమార్క ఝూర?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఏఐసీసీ సీనియర్ పరిశీలకుడిగా, స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు. ఈరోజు ఆయన రాంగఢ్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గంలోని దుల్మి, చిత్తార్పూర్, గోలాస్ బ్లాక్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

### తొక్కిపట్టి నార తీస్తానన్న పవన్ ఇప్పటిదాకా ఎంతమందికి తీశారు?: రోజా

వడమాలపేటలో బాలికపై హత్యాచారం జరిగిందన్న రోజా

బాలిక తల్లిదండ్రులకు పరామర్శ

చంద్రబాబు, పవన్, అనిత సిగ్గుపడాలంటూ విమర్శలు





కూటమి ప్రభుత్వ పెద్దలపై మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా ధ్వజమెత్తారు. తిరుపతి జిల్లా వడమాలపేటలో బాలికపై హత్యాచారం జరిగిందంటూ రోజా మండిపడ్డారు. ఇవాళ ఆమె బాలిక తల్లిదండ్రులను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ అసమర్థత వల్లే నేరస్తులు తెగబడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత సిగ్గుపడాలని అన్నారు.

ఆడవాళ్లను ఎవరైనా బాధపెడితే తొక్కిపట్టి నారతీస్తానని పవన్ గతంలో అన్నారని, ఇప్పటిదాకా 100 మంది ఆడబిడ్డలు ప్రాణాలు వదిలితే, ఎంతమందికి పవన్ నారతీశారో చెప్పాలని మండిపడ్డారు.

చేతిలో అధికారం ఉండి కూడా, నేరగాళ్లలో భయం కల్పించలేక పోతున్నారని రోజా వ్యాఖ్యానించారు. ఏపీ ప్రభుత్వం విచ్చల విడిగా మద్యం లైసెన్సులు ఇచ్చిందని, బెల్టు షాపులు కూడా తయార య్యాయని... మద్యం మత్తులోనే అత్యాచారాలకు పాల్పడుతున్నారని అన్నారు.

### జగన్ కేసుల వ్యవహారం బీజేపీ చేతిలో ఉంది: సీపీఐ నారాయణ

2లో




### సిగ్గుందా..నీ స్థాయికి ప్రధాని చెప్పాలా..

అంబటిపై మంత్రి నిమ్మల ఆగ్రహం..



అమరావతి పల్లె వెలుగు న్యూస్:

వైసీపీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ట్విట్టర్‌లో కౌంటర్ ఇచ్చారు. అబద్ధాలు ఆడడంలో అంబటిది అందె వేసిన చెయ్యి అంటూ విమర్శలు గుప్పించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. నిద్రపోయే వాణ్ణి లేపవచ్చు.. నిద్ర నటించే వాణ్ణి ఎవరు లేపగలరు? అంటూ సెటైర్లు వేశారు. అలాగే అంబటికి అన్నీ తెలుసని, అయినా వాళ్ల పార్టీ అధినేత మెప్పుకోసం ఆయన చెప్పిన అబద్ధాలనే ఈయన పదేపదే చెబుతున్నారన్నారు.

-మిగతా 2లో

### కార్తీక మాసం... భక్తులకు టీజీఎస్ఆర్టీసీ శుభవార్త




2లో

## రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన సీఎం

గంటా శ్రీనివాసరావు కూడా ఉన్నారు. రుషికొండ ప్యాలెస్ వివరాలను గంటా... సీఎం చంద్రబాబుకు వివరించారు.

చంద్రబాబు అధికారులను అడిగి మరికొన్ని వివరాలు తెలుసుకున్నారు. పలు భవనాల లోపలికి కూడా వెళ్లిన చంద్రబాబు... అక్కడి విలాసవంతమైన సౌకర్యాలను పరిశీలించారు.

కాగా, భవనాల నిర్వహణ ఖర్చు, విద్యుత్ బిల్లుల భారం ఎక్కువగా ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రుషికొండ భవనాలను ఎలా వినియోగించాలన్న దానిపై చర్చించాల్సి ఉందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పేర్కొన్నట్టు తెలుస్తోంది.

## కోదాడ వద్ద ప్రైవేటు బస్సును ఢీకొన్న ఆర్టీసీ

ఆగి ఉన్న ప్రైవేటు బస్సును ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన హైదరాబాద్ %-% విజయవాడ జాతీయ రహదారిపై కోదాడ సమీపంలోని కట్టకొమ్ముగుడెం వద్ద జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు జాతీయ రహదారిపై కట్టకొమ్ముగూడెం వద్ద ఆగి ఉన్న ప్రైవేటు బస్సును ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో 30 మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. రోడ్డు ప్రమాద సమాచారం తెలియగానే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్వల్ప గాయాలతోనే ప్రయాణికులు బయటపడటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

## ఎన్నికలకు సిద్ధమంటున్న కూటమి

**ప్రజలపై భారం తగ్గించాం**

రాష్ట్రంలో రహదారుల నిర్వహణను గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రహదారుల నిర్మాణంతో పాటు రోడ్ల మరమ్మతులు చేయిస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను విధించిందని, తాము అధికారంలోకి రాగానే చెత్త పన్నును తొలగించామన్నారు. ట్రూ అప్ ఛార్జీల భారం ప్రజలపై మోపింది తాము కాదన్నారు. జగన్ ఆ భారం ప్రజలపై వేసి నెమ్మదిగా తప్పుకున్నారని మంత్రి విమర్శించారు. అనుయాయులకు మేలు చేయడం కోసం జగన్ ఎక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలు చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. జగన్ చేసిన తప్పుల కారణంగా నేడు ప్రజలపై భారం పడుతుందన్నారు. ప్రతి ఏడాది విద్యుత్తు వినియోగం పెరుగుతోందని, దానికి అనుగుణంగా ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ జిల్లాలు విద్యుత్తు ప్రాజెక్టులకు అనుకూలమని మంత్రి తెలిపారు. బయట నుంచి విద్యుత్తు కొనుగోలు చేయకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

**స్మార్ట్ మీటర్లు పెట్టలేదు..**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు మాత్రమే అయిందని, తక్కువ వ్యవధిలో అద్భుతాలు చేయలేమన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు వైసీపీ నాశనం చేసిందని, జగన్ పాలనలో అభివృద్ధి కుంటిపడిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా స్మార్ట్ మీటర్లు పెట్టలేదని, కేవలం వైసీపీ తమ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ అసత్య ప్రచారాలను మానుకోవాలన్నారు.

## సిగ్గుందా..నీ స్థాయికి ప్రధాని చెప్పాలా..

**అంబటికి వార్నింగ్ :**

పోలవరం ఎత్తు తగ్గిస్తున్నట్లు అసలు మీకు ఎవరు చెప్పారు? ఎప్పుడు చెప్పారు? మీ దగ్గర ఆధారాలు ఉంటే చూపించండని అంబటిని మంత్రి నిమ్మల నిలదీశారు. మాకు తెలియకుండా మీ వైయస్సార్ పార్టీకి, నేతలకు మాత్రమే పంపారా! పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లకు పెంచి పూర్తి చేస్తామని నేను చెబితే సరిపోదా.. ప్రధాని మోదీ, కేంద్ర జల శక్తి మంత్రితో చెప్పించాలని అనడానికి మీకు అసలు సిగ్గుందా! అంటూ నిమ్మల ఫైర్ అయ్యారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ రెండు కూడా ఎన్డీఏ ప్రభుత్వాలేనని.. తమది డబల్ ఇంజిన్ సర్కార్ అని.. ఆ విషయం గుర్తేరిగి మాట్లాడండి అని మంత్రి నిమ్మల వైసీపీ నేత అంబటికి వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది ఒకటే మాట, ఒకటే బాట అని వ్యాఖ్యానించారు.

మా అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పోలవరం, అమరావతి రెండూ, రెండు కళ్ళు అని ప్రగతి, సంక్షేమం ఆయనకు సమప్రాధాన్యం అని చెప్పుకొచ్చారు. అందువల్ల పోలవరాన్ని సాంకేతిక సలహా మేరకు ముందుకు తీసుకువెళతామన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మాకు 100కు 150 శాతం చిత్తశుద్ధి ఉందన్నారు. పోలవరం అవశ్యకత మీకంటే మాకు బాగా తెలుసని.. ప్రాజెక్టు ఎత్తుని 41.15 మీటర్లకు కుదించేలా చంద్రబాబు కేంద్రంతో రహస్య ఒప్పందం చేసుకుని ఆ విషయం గోప్యంగా ఉంచినట్టు అంబటి ఆరోపించడం చూస్తే ఆయన మానసిక పరిస్థితి మీద డౌట్ వస్తుందని చురకలు వేశారు.

**డైవర్షన్ పాలిటిక్స్ మానుకోండి:**

అక్టోబర్ 9న ఇచ్చిన రూ. 2348 కోట్లు మళ్ళించామనడం ఇదొక తప్పుడు ఆరోపణన్నారు. నిరూపించే దమ్ముందా మీకు? అంటూ ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును నిర్దేశిత సాంకేతిక ప్రమాణాల మేరకు నిర్మించి తీరుతామన్నారు. ఆంధ్రుల అభిమానాన్ని శాశ్వతంగా చూరగొంటామని.. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటామని కామెంట్స్ చేశారు. మీరు అబద్ధాలు మానేయండి. డైవర్షన్ పాలిటిక్స్ మానుకోండి. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మసక బారిన మీ పార్టీ బతికి బట్ట కట్టడం కష్టం అంటూ ఎద్దేవా చేశారు.

## అయ్యప్ప భక్తులకు ఉచితంగా లైఫ్ ఇన్సూరెన్స్...
## కేరళ సర్కారు కీలక నిర్ణయం

అయ్యప్ప దీక్షల సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో, కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శబరిమల వచ్చే అయ్యప్పస్వాములకు ఉచితంగా జీవిత బీమా సదుపాయం కల్పించాలని నిర్ణయించింది. ఇవాళ సీఎం పినరయి విజయన్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఈ కీలక అంశంపై చర్చించారు.

అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములు శబరిమల యాత్ర సందర్భంగా మరణిస్తే, వారి కుటుంబానికి రూ.5 లక్షలు అందించనున్నారు. అంతేకాదు, ఆ భక్తుడి మృతదేహాన్ని స్వస్థలానికి తరలించడానికి ప్రభుత్వమే ఏర్పాట్లు చేస్తుంది.

అయ్యప్ప ఆలయంతో పాటు కేరళలోని దక్షిణ ప్రాంతంలోని అన్ని ఆలయాలను పర్యవేక్షించే ట్రావెన్ కూర్ దేవస్వోమ్ బోర్డు ఈ సరికొత్త బీమా పథకానికి ప్రీమియం చెల్లిస్తుంది. కాగా, రెండు నెలలకు పైగా కొనసాగే అయ్యప్ప స్వాముల దీక్షల నేపథ్యంలో... శబరిమల ఆలయం నవంబరు 16న తెరుచుకోనుంది.




# జైత్రయాత్రలా సాగిన మంత్రి లోకేశ్ పెట్టుబడుల యాత్ర!

టూర్ జైత్రయాత్రలా సాగింది. వారం రోజుల యాత్రలో మంత్రి లోకేశ్ ఏ దిగ్గజ కంపెనీ వద్దకు వెళ్లినా రెడ్ కార్పెట్ స్వాగతం లభించింది. లోకేశ్‌లో చంద్రబాబు విజన్‌ను చూసిన పారిశ్రామికవేత్తలు బ్రాండ్ ఏపీ మళ్లీ పట్టాలు ఎక్కిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పెట్టుబడులపై మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి. ప్రస్తుతం ఏపీలో కొలువైన ప్రభుత్వం పనితీరుతో మళ్లీ రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2025 జనవరిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్ లో జరిగే పెట్టుబడుల సమావేశం నాటికి లోకేశ్ చేసిన తొలి ప్రయత్నం సత్ఫలితాలనిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పారిశ్రామిక రంగానికి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆశాకిరణంలా మారారు.

**మంత్రి లోకేశ్ ఏం చేశారు?**

గతనెల 25వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేశ్ వారం రోజులపాటు 100మందికి పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. విజనరీ లీడర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వాన రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటయ్యాక అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. వారం రోజులు అవిశ్రాంతంగా సాగించిన సుడిగాలి పర్యటనలో ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీలుగా పేరొందిన మైక్రోసాఫ్ట్, టెస్లా, అమెజాన్, ఎన్ విడియా, యాపిల్, గూగుల్ క్లౌడ్, పెరోట్ గ్రూప్, రేవేచర్, సేల్స్ ఫోర్స్, ఫాల్కన్ ఎక్స్, ఈక్వెనెక్స్, జడ్ స్కాలర్ తదితర కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు.

గత నెల 29వతేదీన లాస్ వేగాస్‌లో 23దేశాల నుంచి 2300 చిన్న, మధ్యతరహా పారిశ్రామికవేత్తలు హాజరైన ఐటీ సర్వ్ సినర్జీ సమ్మిట్‌కు విశిష్ట అతిథిగా హాజరై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలను వివరించారు. యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్, ఇండియాస్పోరా ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే మంచి తరుణమంటూ చైతన్యాన్ని నింపారు. స్టాన్ ఫోర్డ్ వర్సిటీలో చదవడంతో పాటు ప్రపంచబ్యాంకులో పనిచేసిన అనుభవంతో ఏపీలో పారిశ్రామికాభివృద్ధికి తాము చేపడుతున్న నిర్మాణాత్మక చర్యలు, డిజిటల్ గవర్నెన్స్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలను ఆయా కంపెనీల అధినేతలకు తెలియజేశారు. ఏపీపై గత అయిదేళ్లుగా నెలకొన్న దురభిప్రాయాన్ని తొలగించి, పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించడంలో మంత్రి లోకేశ్ కృతకృత్యులయ్యారు.

**గత 5 ఏళ్లలో ఏం జరిగింది?**

2014-19 నడుమ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు రేయింబవళ్లు శ్రమించి రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. రూ.2వేల కోట్ల విలువైన కియా అనుబంధ సంస్థలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి.

రేణిగుంటలో రిలయన్స్ (రూ.15వేలకోట్లు), విశాఖలో అదానీ డేటా సెంటర్ (రూ.70వేలకోట్లు), బీఆర్ శెట్టి సంస్థలు (రూ.12వేల కోట్లు), ఒంగోలులో ఏపీ పేపర్ మిల్స్ (రూ.24వేల కోట్లు) ఏర్పాటుకు కంపెనీలతో చంద్రబాబు ఒప్పందాలు చేసుకుంటే, వైసీపీ పాలనలో అవన్నీ తరలిపోయాయి. దీంతో పరిశ్రమదారుల్లో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించి భరోసా కల్పించడం ద్వారా తిరిగి రాష్ట్రానికి రప్పించే గురుతర బాధ్యతను మంత్రి నారా లోకేశ్ తలకెత్తుకున్నారు.

**బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే ఆపరేషన్**

వాస్తవానికి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా ఈ ఏడాది జూన్ 24వ తేదీన బాధ్యతలు చేపట్టిన మంత్రి నారా లోకేశ్ అప్పటి నుంచే ఆపరేషన్ ప్రారంభించారు. పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపేందుకు పలు దఫాలుగా కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులతో చర్చించారు. వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఏపీఈడీబీ (ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు) సీఈఓ, సీఐఐ ప్రతినిధులు సభ్యులుగా ఏర్పాటైన ఇండస్ట్రీస్ కన్సల్టేటివ్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు.

విశాఖలో రెండుసార్లు ఏపీ ఐటీ అసోయేషన్ ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి లోకేశ్ చేపట్టిన చర్యలతో పారిశ్రామికవేత్తలకు నమ్మకం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసేందుకు అమరావతికి వచ్చిన టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్ తో కేవలం 90 నిమిషాలు భేటీ అయి విశాఖకు టీసీఎస్ రావడానికి ఒప్పించారు. దీనిద్వారా 10వేలమంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించి, త్వరలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు టీసీఎస్ ఏర్పాట్లు చేసుకుంటోంది.

రాష్ట్రంలో ఫాక్స్ కాన్ సిటీని ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడకు వచ్చిన హెచ్‌సీఎల్ సంస్థ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యాక, మరో 15వేల ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించేందుకు ఆ సంస్థ సిద్ధమైంది. బ్రాండ్ ఏపీ కోసం కేవలం 4నెలల వ్యవధిలో మంత్రి లోకేశ్ చేసిన ప్రయత్నాలతో పెట్టుబడిదారుల్లో జోష్ నెలకొంది.

# బెటాలియన్ వ్యవస్థను రద్దు చేయాలి!



కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరి జీవితాలతో పాటుగా బెటాలియన్ కానిస్టేబుల్ కుటుంబాల బ్రతుకులు కూడా మారుతాయి అనే ఆకాంక్షతో ఎదురుచూసిన పోలీసు కానిస్టేబుల్ కుటుంబాల్లో నిరాశే మిగిలింది. గతంలో రాజకీయ పార్టీలు ఏక్ పోలీస్ వ్యవస్థ ఏర్పాటు విషయంలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగస్థులకు ఇచ్చిన హామీలు నెరవేరలేదు.

నాడు నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో పెరుగుతున్న వామపక్ష భావజాలాన్ని నియంత్రించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు ఈ బెటాలియన్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తూ గ్రే హౌండ్స్ అనే కొత్త పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. కానీ, మలిదశ తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో విప్లవ పార్టీలు కూడా తెలంగాణ రాష్ట్రానికై పోరాడాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తదనంతరం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూ, కొంతవరకు యువత ఆధునిక భావాల వైపు వెళ్తున్నారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన కేసీఆర్, చంద్రబాబు నాయుడు కూడా నక్సలిజం ప్రభావం తగ్గిందని ప్రకటించారు. అంతేగాక, సీఆర్‌పీఎఫ్ లాంటి కేంద్ర బలగాలు జాతీయ స్థాయిలో దేశ రక్షణలో బాధ్యత వహిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ పోలీస్ ఇండియన్ రిజర్వ్ అనే పేరుతో తెలంగాణ రాష్ట్ర బెటాలియన్ పోలీసులను వివిధ రాష్ట్రాలలో పని చేయించడం కూడా సహేతుకం కాదు. దేశంలో శాటిలైట్, ఇంటర్నెట్, జీపీఎస్ సదుపాయాల ద్వారా నిఘా వ్యవస్థలు కూడా పటిష్టమవుతున్న నేపథ్యంలో తెలంగాణ బెటాలియన్ స్పెషల్ పోలీస్ వ్యవస్థ ఆవశ్యకతా, మనుగడా నేడు ప్రశ్నార్థకంగా మారింది. ఈ బెటాలియన్ పోలీస్ వ్యవస్థలో ఉన్న అంతర్గత అధికారిక ఒత్తిడి, వివక్షల కారణంగా ఎంతో మంది కానిస్టేబుల్ ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. కానీ, ఇప్పటివరకు, ఆత్మహత్యలపై ఒక్క నిజనిర్ధారణ కమిటీ నియమించలేదు. ఒకే పోలీసు నియామక బోర్డు ద్వారా ఎంపికైన భిన్న విభాగ పోలీస్ వ్యవస్థలలో బెటాలియన్ వ్యవస్థకు సంబంధించిన పోలీసు ఉన్నతాధికారులు కంపెనీ మూమెంట్‌కు సంబంధించిన వ్యవహారాల్లో పోలీస్ స్టేషన్లను కేటాయించినప్పుడు సివిల్, ఏఆర్ లాంటి ఇతర పోలీసు విభాగాల నుంచి వివక్షలకు గురి కావడం ఒక రకమైన కుల వ్యవస్థని తలపిస్తుంది.ఎన్నో సంవత్సరాలుగా నష్టపోతున్న పోలీస్ కానిస్టేబుల్ కార్మిక కుటుంబాలు డిమాండ్ చేస్తున్న అంశం అయిన 'ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ విధానం'ను ఇప్పటికైనా అమలుపరచాలి. ఒకే పనిపై వాళ్ళని నియమించి, ఎనిమిది గంటల పని విధానాన్ని కల్పించాలి. కానిస్టేబుల్స్‌ను వివక్షకు గురి చేయకుండా, అనైతిక బానిసత్వం నుంచి విముక్తి కలిగించి, వృత్తిపరంగా గౌరవప్రదమైన జీవితాన్ని కల్పించాలి. కుటుంబానికి దూరంగా ఉంచి, వారి పిల్లల భవిష్యత్తుకి ఆటంకం కలిగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. సమకాలీన సమాజంలో ప్రాధాన్యత లేని ఈ బెటాలియన్ పోలీస్ వ్యవస్థ నిర్వహణ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారంగా మారుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో బెటాలియన్ స్పెషల్ పోలీస్ వ్యవస్థను రద్దు చేసి 'ఏక్ స్టేట్ -ఏక్ పోలీస్' విధానం తీసుకొని రావడం ద్వారా కానిస్టేబుల్స్ కుటుంబాల జీవితాల్లో గుణాత్మక మార్పులు సాధ్యం అవుతాయి.

## అన్నీ గుజరాత్‌కేనా..?

స్పెయిన్ అధినేత పెడ్రో శాంచేజ్‌తో కలసి, ప్రధాని నరేంద్రమోదీ ఇటీవల గుజరాత్‌లోని వడోదరలో ఘనంగా ఆరంభించిన టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్, ఇప్పుడు మహారాష్ట్రలో ఎన్నికల ముందు అధికారపక్ష కూటమిని ఆత్మరక్షణలో పడవేసింది. పదేళ్ళక్రితమే నరేంద్రమోదీ ప్రధాని అయినా, స్వరాష్ట్రం గుజరాత్‌మీద ఉన్న ప్రేమ మిగతారాష్ట్రాల మీద లేకపోయిందని, ఇతర రాష్ట్రాలకు దక్కాల్సిన ప్రాజెక్టులను కూడా ఆయన తన రాష్ట్రానికి తరలించుకుపోతున్నారని విపక్షాలనుంచి తరచుగా విమర్శలు వినబడుతూనే ఉన్నాయి. సి%-%295 సైనిక రవాణా విమానాల తయారీ నిమిత్తం ఏర్పాటు చేసిన ఆ కాంప్లెక్స్‌ని ఆరంభిస్తూ, ఆ విమానం ఎంత అద్భుతమైనదో ప్రధాని వివరించారు. వడోదరలో తయారైన విమానాలు ఇతరదేశాలకు ఎగుమతి అవుతాయనీ, ఈ ప్రాజెక్టు 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' ఆశయాన్ని బలోపేతం చేస్తుందని ప్రకటించారు. భారతదేశంలో తొలిసారిగా పర్యటించిన పెడ్రో శాంచేజ్‌తో కలసి రోడ్‌షో కూడా నిర్వహించారు. నరేంద్రమోదీ వ్యాఖ్యానించినట్టుగా, భారత్ గత దశాబ్దకాలంలో విమానయానరంగంలో సాధించిన ప్రగతికి, దేశం ఏవియేషన్ హబ్‌గా మారుతున్న తీరుకూ నిదర్శనంగా దీనిని యావత్ దేశం చూస్తుందని బీజేపీ నాయకులు భావించడం సహజం. అయితే, ఎన్నికలు దగ్గరపడుతున్న మహారాష్ట్రలో ఈ అంశం విపక్షాలకు అయాచిత ఆయుధంగా అందివస్తుందని మహాయుతి నేతలు ఊహించలేదు.

నాగపూర్‌లో ఏర్పాటు కావాల్సిన ఈ కర్మాగారం నరేంద్రమోదీ ఒత్తిడిమేరకు గుజరాత్‌కు తరలిపోయిందని మహారాష్ట్రలోని విపక్షపార్టీలు ఆరోపిస్తున్నాయి. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న బీజేపీ నాయకులంతా మహారాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా కుట్రచేశారని కాంగ్రెస్‌పార్టీ, ఉద్ధవ్‌ఠాక్రే శివసేన ప్రచారం చేస్తున్నాయి. మహారాష్ట్రకు రావాల్సిన ప్రాజెక్టులన్నీ ఎవరో కక్షకట్టినట్టుగా గుజరాత్‌కు వరుసపెట్టి పోతున్నాయని వారి ఆరోపణ. మహారాష్ట్రలో అధికారంలో కొనసాగడమే ముఖ్యమనుకొనేవారు ఉంటే, మరోపక్క గుజరాత్ కోసం ఇద్దరు ముఖ్యమంత్రులు పనిచేస్తూ అన్నీ తరలించుకుపోతున్నారని ఓ విపక్షనేత వ్యాఖ్యానించారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ%-%ఎస్పీ) అధినేత శరద్‌పవార్ మరో అడుగుముందుకు వేసి అప్పుడెప్పుడో జరిగిన కొన్ని పరిణామాలను వివరించారు. మహారాష్ట్రలోనే ఈ ప్రాజెక్టు స్థాపించాలని రతన్‌టాటా నిర్ణయించుకున్నారని, నాగపూర్ ఎంఐడిసీ ఏరియాలో దీనికోసం ఐదువందల ఎకరాలను మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కేటాయించిందని, ఇంతలో ప్రభుత్వం మారడంతో నరేంద్రమోదీ స్వయంగా రతన్‌టాటాను పిలిపించుకొని, ప్రాజెక్టును వడోదరకు మార్చేయమని ఒత్తిడిచేశారని శరద్‌పవార్ వ్యాఖ్యానించారు. ఈ వయసులో ఇన్ని అబద్ధాలా అంటూ అధికారపక్షనేతలు ఆయనమీద ప్రతిదాడి చేస్తున్నారు. ప్రాజెక్టు ప్రతిపాదన దశలో కూడా మహారాష్ట్ర పేరు లేదని, కేవలం గుజరాత్, యూపీ మాత్రమే ఉన్నాయని ఉపముఖ్యమంత్రి ఫడ్నవీస్ సమర్థించుకున్నారు.

ఒకపక్క రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, గుజరాత్‌లో ఈ ప్రాజెక్టు ఆరంభం ఘనంగా జరగడం, తరలిపోయిందన్న ప్రచారం ఎక్కువకావడం మహాయుతి నేతలను ఇరకాటంలో పెడుతున్నది. 2022లో వేదాంత%-%ఫాక్స్‌కాన్ ప్రాజెక్టు కూడా ఇదే విధంగా చేజారిపోయిందంటూ ప్రత్యర్థులు ఇప్పుడు మళ్ళీ దానిని ఓటర్లకు గుర్తుచేస్తున్నారు.

ఆఖరుక్షణంలో, రాష్ట్రప్రజలకు, నిరుద్యోగయువతకు వెన్నుపోటుపొడుస్తూ బీజేపీ అప్పట్లో ఈ ప్రాజెక్టు లోకేషన్ మార్చేసిందని వారి విమర్శ. గుజరాత్‌లో గిఫ్ట్‌సిటీ తెరమీదకు వచ్చినప్పుడు అది ముంబైలోని ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్‌ను దెబ్బతీయ డానికేనని ఓ ప్రచారం జరిగింది.

## జగన్ కేసుల వ్యవహారం బీజేపీ చేతిలో ఉంది: సీపీఐ నారాయణ

### జగన్ 11 ఏళ్లుగా బెయిల్ పై బయట ఉన్నారన్న నారాయణ
### కోర్టుకు కూడా వెళ్లడం లేదని వ్యాఖ్యలు
### కేంద్రం దృష్టిసారించాలని సూచన

మాజీ సీఎం జగన్ పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగన్ 11 ఏళ్ల నుంచి బెయిల్ పై బయట ఉన్నారని, కోర్టుకు కూడా వెళ్లడం లేదని తెలిపారు. మాయల పకీర్ ప్రాణం పక్షిలో ఉన్నట్టు... జగన్ కేసుల వ్యవహారం బీజేపీ చేతిలో ఉందని అన్నారు.

జగన్ పై కేసుల వ్యవహారం ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదని, అంతలోనే జగన్-షర్మిల ఆస్తుల రగడ తెరపైకి వచ్చిందని తెలిపారు. జగన్ కేసుల వ్యవహారంపై కేంద్రం దృష్టిసారించాలని, తద్వారా అన్నాచెల్లెళ్ల ఆస్తుల పంచాయితీ కూడా తేలిపోతుందని పేర్కొన్నారు.

ఇక, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ప్రధాని మోదీ విమర్శించడం సిగ్గుచేటని నారాయణ వ్యాఖ్యానించారు. సమాఖ్య వ్యవస్థకు విరుద్ధంగా మోదీ వ్యవహార శైలి ఉందని నారాయణ విమర్శించారు. అధికారం కోసం ఉత్తరాది, దక్షిణాది అని బీజేపీ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

ప్రాంతీయ పార్టీలు బలపడుతున్నాయని, జాతీయ పార్టీలు బలహీనపడుతున్నాయని వ్యాఖ్యానించారు. సీపీఐ జాతీయ స్థాయిలో బలోపేతం కావడానికి తగిన ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు.

## కార్తీక మాసం...
## భక్తులకు టీజీఎస్ఆర్టీసీ శుభవార్త

### శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్టకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులు
### కార్తీక మాసం నేపథ్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్న సజ్జనార్
### అరుణాచలానికి ప్రత్యేక ప్యాకేజీ అందిస్తున్నట్లు వెల్లడి

కార్తీక మాసం నేపథ్యంలో తెలంగాణ భక్తులకు టీజీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడించారు. శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్ట వంటి దేవాలయాలకు హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ పనితీరు, కార్తీక మాసంలో అధిక రద్దీ, శబరిమల యాత్రలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తదితర అంశాలపై ఆయన బస్ భవన్ నుంచి వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్తీక మాసం నేపథ్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఆది, సోమవారాల్లో శైవక్షేత్రాలు రద్దీగా ఉంటాయని, అందుకు అనుగుణంగా బస్సులను ప్రత్యేకంగా నడపాలని ఆదేశించారు.

ఈ నెల 15న కార్తీక పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలానికి ప్రత్యేక ప్యాకేజీని అందిస్తున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. ఏపీలోని పంచారామాలకు కూడా ప్రతి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు.

శబరిమలకు, శుభముహూర్తాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులను బుకింగ్ చేసుకొని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.




# ఆంధ్రప్రదేశ్‌లో గుంతల రహిత రహదారులను నిర్మిస్తాం

## మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్.

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ ప్రారంభించారు. శనివారం మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా 5 రోడ్ల కూడలి (ఆర్.ఎస్. రోడ్డు జంక్షన్ )నందు రోడ్డు మరమ్మతు పనులను మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గుంతల రహదారుల్లో ప్రయాణాలు సాగించలేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అప్పటి ప్రభుత్వం రోడ్లపై గుంతలను పట్టించుకోలేదన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు "మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్ర ప్రదేశ్" కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని రహదారులు గుంతలుగా లేకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 8,000 కిలోమీటర్ల రోడ్డులో 290 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. రెండవ దశలో 8,000 కిలోమీటర్ల రోడ్డులో 350 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు మరమ్మత్తు పనులు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు కర్నూలు జిల్లాలో "మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమము క్రింద మెదటి దశలో 69 పనులను 11.16 కోట్ల వ్యయంతో 412.15 కిలోమీటర్ల ను గుంతల రహిత రహదారులు చేపట్టినట్లు తెలిపారు. రెండవ దశలో 171 పనులు 8.71 కోట్లతో 426.55 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహిత మరియు ముళ్ళ కంప చెట్లు లేని రహదారులుగా డిసెంబర్ నెలలో పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మన కర్నూలు టౌన్ 5 రహదారుల కూడలి (ఆర్.ఎస్ .రోడ్డు జంక్షన్) నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు.

జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య మాట్లాడుతూ మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లాలో మొదటి దశగా 69 పనులను 11.16 కోట్ల వ్యయంతో 412.15 కిలోమీటర్ల ను గుంతల రహిత రహదారులు చేపట్టామని, డిసెంబర్ నాటికి ప్రజల సౌకర్యాల కొరకు రోడ్లలోని గుంతలన్నింటిని పూర్చడం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రెండవ దశలో ఇంకొక దాదాపు 400 కిలోమీటర్ ల రోడ్డుల లోని గుంతలను మరమ్మతులు చేసి సంక్రాంతి పండుగ నాటికి ప్రజల సౌకర్యం కొరకు మంచి రోడ్లను అందించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమములో ఆర్ అండ్ బి ఎస్.ఈ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఈ.ఈ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.





# వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ పునరుద్ధరణ చేసుకోకపోతే లైసెన్స్ రద్దు బకాయిల వసూలు బాధ్యత పారిశుద్ధ్య తనిఖీదారులదే

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**నగరంలో వాణిజ్య సంస్థలు, వ్యాపారులు తప్పనిసరిగా నగరపాలక సంస్థ ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణ చేసుకోవాలని, లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని, లేనిపక్షంలో సంబంధిత దుకాణంపై చర్యలు తీసుకుంటామని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ హెచ్చరించారు. శనివారం నరగపాలక కార్యాలయంలోని ఆయన చాంబర్లో ఆరోగ్యధికారి డా. కె.విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి పారిశుద్ధ్య తనిఖీదారులతో ట్రేడ్ లైసెన్సుల జారీ, పునరుద్ధరణలపై డివిజన్ల వారీగా సమీక్షించారు. ట్రేడ్ లైసెన్సుల ఫీజులు రూపంలో నగరపాలకకు ఆదాయం రావాల్సి ఉందని, వాటిపై పారిశుద్ధ్య తనిఖీదారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. శానిటేషన్ సెక్రటరీలను ఆయా సచివాలయ పరిధిలో పర్యటించేలా చూడాలని, ప్రతి దుకాణదారుడు, వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్స్‌ను తీసుకునేలా, అలాగే పునరుద్ధరణ చేసుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్టుగా లక్ష్యాన్ని చేరుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ స్వర్ణలత, ఎఫ్2 వీరకుమార్ పాల్గొన్నారు.







# గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దుతాం

**-ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తాం**
**-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్**
**-సంక్రాంతిలోపు గుంతలు లేని రహదారుల పనులు పూర్తిలి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02. పల్లె వెలుగు న్యూస్** :ఆర్ అండ్ బి రహదారులను గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ గేటు వద్ద మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపి (గుంతల రహిత ఆంధ్రప్రదేశ్) కార్యక్రమం కింద రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గుంతలు లేని రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగానే నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ గేటు నుండి శ్రీనివాస నగర్ జంక్షన్ వరకు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అధిక ట్రాఫిక్ ఉన్న ఈ జంక్షన్లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులు డిజైన్ చేసి ఇచ్చారని వచ్చే బడ్జెట్లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించుకుని ప్రారంభించడం జరుగుతుందన్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కూడా మన జిల్లా వాసి అయినందున రోడ్ల అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో కూడా స్థానిక శాసనసభ్యులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని గుంతలు లేని రహదారుల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు. జిల్లాలోని ఆర్ అండ్ బి రహదారుల్లోని గుంతలు పూడ్చేందుకుగాను ప్రభుత్వం 4.57 కోట్ల రూపాయలను మొదటి విడతగా మంజూరు చేసిందన్నారు. వచ్చేఏడాది జనవరి 15వ తేదీలోపు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 369 కిలోమీటర్ల రహదారిలో గుంతలు పూడ్చేందుకు గాను మొదటి విడతగా ప్రభుత్వం 4.57 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు.

సంక్రాంతి పండుగ లోపు రహదారుల్లోని అన్ని గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మంజూరులు వస్తాయన్నారు. దీంతోపాటు పంచాయతీరాజ్, మున్సిపల్ రోడ్ల పనులు కూడా మంజూరు కావాల్సి ఉందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఈ కార్యక్రమం పై పర్యవేక్షిస్తూ జిల్లా వ్యాప్తంగా గుంతలమయం లేని రోడ్లను తీర్చిదిద్దుకోవడం జరుగుతుందన్నారు.

ఆర్.అండ్.బి రహదారులను గుంతలు లేని రహదారులుగా చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, తదితర ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మన్నే సుబ్బారెడ్డి ని కలిసిన నంద్యాల జిల్లా సీడ్ మెన్ అసోసియేషన్ సభ్యులు

**డోన్, పల్లె వెలుగు న్యూస్ నవంబర్ 02** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ని వారి కార్యాలయం నందు రిటైర్డ్ సి.ఎస్.సి.ఓ వెంకట్రామిరెడ్డి, నంద్యాల జిల్లా సీడ్ మెన్ అసోసియేషన్ ఎస్.వెంకటరామిరెడ్డి, ఎం.గోపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మద్దిలేటి, రమణయ్య, నారాయణ, భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు.



# 40 రోజులు అన్నదాన కార్యక్రమం



**డోన్, పల్లె వెలుగు న్యూస్ నవంబర్ 02** ద్రోణాపురి వీరాంజనేయ స్వామి గుడి నందు ప్రతిరోజు అన్నదానం చేయడం జరుగుతుంది 40 రోజులు మధ్యాహ్నం,రాత్రి జరుగుతుంది. కావున భక్తులందరూ రావాల్సిందిగా కోరడమైనది అందరూ ఆహ్వానితులే వంక వీధి పాతపేట, డోన్.

## జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు కానిస్టేబుళ్లతో సమావేశం నిర్వహన



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02.పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్ట్ మానిటరింగ్ సిస్టం అధికార సిబ్బందితో స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లాలోని పెండింగ్ కేసుల స్థితిగతులపై జిల్లా కోర్టు మానిటరింగ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య గారు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కోర్టు మానిటరింగ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య జిల్లా కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్ట్ మానిటరింగ్ సిస్టం అధికార సిబ్బందితో మాట్లాడుతూ కేసు నమోదు చేయడం,ముద్దాయిలను అరెస్టు చేయడం, చార్జ్ షీటు వేయడం,ఒక ప్రక్రియ అయితే, కోర్టులో విధివిధానాలను సరిగ్గా పాటించి, కేసును నిరూపణ చేయడంలో కోర్టు కానిస్టేబుళు అయిన మీరు కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నరు. కావున ప్రతి కేసు నిరూపణ చేయుటకు చిత్తశుద్ధితో పనిచేసి బాధితులకు న్యాయం చేయవలసిన బాధ్యత మీపై ఉందన్నారు.నాన్ బెయిలబుల్ వారెంట్స్ పెండింగ్ లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి, ఎప్పటికప్పుడు సర్వ్ చేయాలన్నారు.పాత పెండింగ్ కేసులపై శ్రద్ధ చూపి, వారెంట్లు సర్వ్ చేయాలన్నారు.పోలీసుల అలసత్వం వలన కోర్టులో విచారణ పెండింగ్ లేకుండా కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సిస్టం వారు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి కేసు నిరూపణ వచ్చే విధంగా దర్యాప్తు అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి, కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేస్తే ఆ రికార్డులను కోర్టు కానిస్టేబుళ్లు జాగ్రత్త పరచాలన్నారు.కేసు విచారణ సమయంలో సాక్షులు, సాక్ష్యాధారాలు, రికార్డులను కోర్టు కానిస్టేబుళ్లు కోర్టులో పొందుపరచాలన్నారు. దర్యప్తు అధికారులు కేసు విచారణకు హాజరయ్యేలాగా కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టం వారు బాధ్యతాయుతంగా ముందస్తు చర్యలు తీసుకోవాలి.మీ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించి, కేసులు నిరూపణ చేస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేసి పోలీస్ శాఖ ప్రతిష్టతను ప్రజలలో పెంపొందింపజేయాలని కోర్టు కానిస్టేబుళ్లకు దిశా నిర్దేశం చేశారు.



## అత్యంత భక్తిశ్రద్ధలతో తితిదే ధార్మిక కార్యక్రమాలు

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02 . పల్లె వెలుగు న్యూస్** :తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో దొర్నిపాడు మండలం, భాగ్యనగరం గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, స్థానిక మహిళలచే కుంకుమార్చన మరియు గోపూజ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి. వి. వీరాంజనేయ రావు, ఆలయ ధర్మకర్త వీరగంధం బ్రహ్మయ్య, అర్చకులు వారణాసి ప్రసాద్ శర్మ, గోపాల కృష్ణయ్య, నరసింహ, కోయ పుల్లయ్య నాయుడు, వేణు గోపాల్ రెడ్డి, శారదమ్మ, సీతమ్మ, పార్వతి, భాగ్యమ్మ, ఉమ, అక్షరమ్మతోపాటు పెద్ద సంఖ్యలో మాతృమూర్తులు పాల్గొన్నారు.



## నామినేట్ పదవులలో వడ్డెర కులస్తులకు అవకాశాలు కలిగించాలి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02 . పల్లె వెలుగు న్యూస్** :వడ్డెర్లకు నామినేట్ పదవులు బర్తిలో అయినా వడ్డెరలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన నామినేట్ పదవులు జాబితా చూస్తే వడ్డెర కులస్తులకు సరైన న్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయని అనిపిస్తుందని ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం నాయకుడు చల్ల వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు.చల్లా వెంకటేష్ నంద్యాల జిల్లాలోని సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నామినేట్ పదవులలో ప్రకటించిన జాబితాలో శాసనసభ ఎన్నికలలో వడ్డెర్లకు ఒక్క ఎమ్మెల్సీ కూడా రాష్ట్రంలో ఇవ్వలేదని అయినప్పటికీ రాష్ట్రంలో వడ్డెర కులస్తులంతా తెలుగుదేశం పార్టీ వైపు నిలబడి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి విజయాన్ని చేకూర్చారని పదవుల పంపిణీలలో వడ్డెర్లకు అన్యాయం జరిగిందని ఆయన అన్నారు .కేవలం వడ్డెర కులస్తులకు ఇచ్చే పదవులు మాత్రమే వడ్డెర కులస్తులకు ఇవ్వకుండా ప్రధాన్యత కలిగిన నామినేట్ పదవులు సరైన సంఖ్యలో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు .త్వరలో భర్తీ కానున్న మిగతా నామినేట్ పదవులలో వడ్డెర కులస్తులకు అవకాశాలు కలిగించాలని ఆయన కోరారు.

## నిరుద్యోగుల్లారా ! దళారుల ఉచ్చులో పడి డబ్బులిచ్చి మోసపోకండి

### -బి.సి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చింతలపల్లె



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02 .పల్లె వెలుగు న్యూస్** :నిరుద్యోగుల్లారా ! దళారుల ఉచ్చులో పడి డబ్బులిచ్చి మోసపోకండి అని బి.సి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు

చింతలపల్లె సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్, కాంటాక్ట్ బేసిక్ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంత మంది అధికారపార్టీ చోటా నేతలు అమాయక నిరుద్యోగుల నుంచి లక్షలకు లక్షలు వసూలు చేస్తున్నారని, గత మూడు నెలలుగా ఇదే పని పెట్టుకున్నారని అన్నారు, కనుక నిరుద్యోగులు ఇలాంటి వారి పట్ల జాగ్రత్తగా వుండాలని అన్నారు.ఇప్పటికే డబ్బులిచ్చి మోసపోయిన నిరుద్యోగులు తక్షణమే పోలీసు అధికారులను ఆశ్రయించి తమ డబ్బులను రాబట్టుకోవాలని, ఆలశ్యం చేస్తే పోయిన డబ్బులు తిరిగి రావని బి.సి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు

చింతలపల్లె అన్నారు.

## అందరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా డివైఆఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తాం




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02 . పల్లె వెలుగు న్యూస్** :అందరికీ ఉద్యోగ ఉపాధి లక్ష్యంగా డివైఆఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తున్నదని డివైఆఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, ఉపాధ్యక్షులు సాయి తెలిపారు. డివైఆఫ్ఐ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బొగ్గులేని, గాంధీనగర్, ఎన్జీవోస్ కాలనీ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ డివైఆఫ్ఐ 1980 నవంబర్ 1,2,3 తేదీలలో పంజాబ్ రాష్ట్రం లో ఆవిర్భవించింది అన్నారు.నాటి నుండి నేటి వరకు నిరుద్యోగ యువత పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ వస్తున్నది అన్నారు.జాతి ఐక్యత కోసం నిలబడి మతోన్మాదాన్ని ఎదిరించి మా దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కనివ్వం అన్న నినాదంతో ముందుకు సాగుతున్నది అన్నారు.ఈ పోరాటంలో ఎంతో మంది అమరుల కూడా అయ్యారు అన్నారు.అమరుల త్యాగాల స్పూర్తితో డివైఆఫ్ఐ పోరాడుతున్నది అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ల కు దారాదత్తం చేస్తున్నది అన్నారు.నిరుద్యోగం పెంచేస్తున్నది నందు.రైల్వే లో రిటైర్డ్ అయిన వారికి కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు భర్తీ చెస్తున్నదని యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా చేస్తున్నది అన్నారు.విభజన హామీలు ఒక్కటి కూడా ఆంధ్ర రాష్ట్రానికి అమలు చేయకుండా మోసం చేసింది అన్నారు. ఏపీ కి హెూదా అని చెప్పి టోపీ పెట్టింది అన్నారు.ప్రధానంగా కడప ఉక్కును విస్మరించింది అన్నారు.వెనుకబడిన రాయలసీమ కరువుతో,వలసలతో,అల్లాడుతుంటే ఇక్కడ ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా ఉన్న ఉక్కు పరిశ్రమ హామీ అమలు చేయకుండా వుంది అన్నారు.కరువులు,వలసలు ఆగాలి అంటే కడప ఉక్కు పరిశ్రమే ఏకైక మార్గం అన్నారు.రాబోవు రోజులలో కడప ఉక్కు సాధననే లక్ష్యంగా రాష్ట్ర వ్యాపితంగా,డిల్లి స్థాయిలో యువతను కలుపుగిని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ప్రసాదు, హరి, బన్నీ, దేవిడ్, భాష, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమాధుల పండుగ

**కొత్తపల్లి: నవంబర్ 02 పల్లె వెలుగు న్యూస్** :మండలంలో శనివారం క్రైస్తవులు ఆయా గ్రామాలలో సమాధుల పండుగను ఘనంగా చేసుకొన్నారు. మండలంలోని గువ్వలకుంట్ల, వీరాపురం, దుద్యాల, నందికుంట, లింగాపురం, శివపురం గ్రామాలలతోపాటు కొత్తపల్లి మండల కేంద్రంలో క్రైస్తవులు సమాదుల పండుగను జరుపుకొన్నారు. సమాదులను పూలమాలలు, దూప,దీపాలతో అలంకరించి, బాణాసంచ పేల్చుతూ సంబరాలు చేశారు. సమాదులవద్ద ప్రత్యేక ప్రార్ధనలతో పెద్దలను స్మరించుకొన్నారు. అనంతరం ఇళ్లవద్దకూడా దూపదీపాలువేసి ప్రార్థాన గీతలతో పెద్దలను గుర్తుకుతెచ్చుకున్నారు.



# ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం లో మంత్రి కలెక్టర్ పూజలు







**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02 . పల్లె వెలుగు న్యూస్**):కార్తీకమాసం సందర్భంగా ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం నందు మంత్రి ఫరూఖ్ మరియు కలెక్టర్ ఇతర నాయకులు స్వామివారికి అభిషేకం అనంతరం పూజలు నిర్వహించారు.అనంతరం అతిథులను దేవస్థానం అధికారులు సన్మానించడం జరిగింది.ఆ తర్వాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మంత్రి మరియు కలెక్టర్ జరిగింది ప్రారంభించడం జరిగింది ప్రథమనంది దేవస్థానం కున్న విస్తీర్ణం ఏ దేవస్థానానికి నంద్యాలలో లేదని ఈ దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని దేవస్థానంలో జరగవలసిన పనులు పై ఒక నివేదిక తయారు చేసి తనకి ఇస్తే దేవాదాయ శాఖ మంత్రి తో మాట్లాడి దేవస్థానంలో అభివృద్ధి పనులకు తగినంత నిధులు విడుదల చేయిస్తానని మంత్రి ఫరూక్ తెలిపారు.దేవస్థానానికి ప్రహరీ గోడ మరియు ఉత్తరం తూర్పు వైపున మాడవీధులు అలాగే ఒక మినరల్ వాటర్ ప్లాంట్ అసంపూర్తిగా ఉన్నటువంటి గదుల నిర్మాణం గురించి దేవస్థానం అధికారులు సేవకులు మంత్రికి వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, ప్రముఖ న్యాయవాది రామచంద్రరావు, బలిజ సంఘం నాయకులు రాజారాం,12వ వార్డ్ కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, ఆర్యవైశ్య సంఘం నాయకుడు శ్యామ్సుందర్ గుప్తా, మాజీ కౌన్సిలర్ తెలుగుదేశం నాయకుడు ఉసేని, తెలుగుదేశం కౌన్సిలర్లు నాగార్జున,మరియు శ్రీదేవి, దేవస్థానం అధికారులు, ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం సేవకులు రామ శివారెడ్డి,జిల్లా ఎలక్ట్రానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు చలం బాబు, కృష్ణారెడ్డి, రజనీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఆచారి నరసింహులు,సుధాకర్, రమణ, శేషు, నాగరాజు, రాజారెడ్డి, ప్రసాదు ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం అక్టోబర్ 1 న నిర్వహించడమే హేతుబద్ధం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02 .పల్లె వెలుగు న్యూస్** ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహణపై సాంకేతిక, చట్టబద్ధ నిర్ణయం అంటూ అధికా పార్టీలు గందరగోళం సృష్టిస్తున్నాయనీ, తమ తమ రాజకీయ లక్ష్యాలను ముందుకు తీసుకొని పోయే దిశగా అసంబద్ధ “రోజున” రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ప్రభుత్వాలు నిర్వహించాయి/ నిర్వహిస్తున్నాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు.శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీపొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం మరియు శ్రీబాగ్ ఒడంబడిక నేపథ్యంలో తెలుగు రాష్ట్రం అక్టోబర్ 1, 1953 న ఏర్పడింది. ఈవిధంగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు దిశగా తెలంగాణతో కలసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు నవంబర్ 1, 1956 న జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణను జున్ 2, 2014 న విడగొట్టడంతో భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు భావన (%షీఅషవజు%) కు ప్రభుత్వాలు తిలోదకాలు ఇచ్చాయని ఆయన వివరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడిన ప్రభుత్వాలలో ఒక ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం నుండి తెలంగాణ విడిపోయిన జూన్ 2 న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా నిర్వహించగా, ఇంకొక ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం తో తెలంగాణ కలిసిన నవంబర్ 1 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా నిర్వహించాయని తెలిపారు.ఈ నేపథ్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం తో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అక్టోబరు 1న నివాళులు అర్పించడమే సాంకేతికంగా చూసిన భావోద్వేగం చూసిన సరైనది అని ఆయన అన్నారు. కాని రాజకీయ పార్టీల ఉచ్చులో పడి సమాజం లోని వివధ వర్గాలు నవంబర్ 1 న లేదా జూన్ 2 న శ్రీపొట్టి శ్రీరాములు గారికి నివాళులు అర్పించడం ఏ మాత్రం సాంకేతికం కాదు అని ఆయన అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం సరైన దిద్దుబాటు చర్యలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంను అక్టోబర్ 1 నిర్వహించి శ్రీపొట్టిశ్రీరాములు గారిని గౌరవిస్తూ, శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో రాయలసీమ హక్కులను అమలు చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గుంతల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం



### ఇంచార్జీ కలెక్టర్ అదితి సింగ్ "గుంతల రహిత రోడ్ల" కార్యక్రమంలో రోడ్ల మరమ్మతుల పనులు ప్రారంభం

**కడప చీఫ్ బ్యూరో, నవంబర్ 2: పల్లె వెలుగు న్యూస్** జిల్లా వ్యాప్తంగా గోతులు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టి గుంతల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు.శనివారం స్థానిక వై జంక్షన్ కూడలి వద్ద మిషన్ పాట్హెూల్ ఫ్రీ ఏపీ కార్యక్రమం (గుంతల రహిత రోడ్ల) లో భాగంగా కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితిసింగ్, అధికారులతో కలిసి కడప నియోజకవర్గంలో ఎన్ హెచ్ 18 కడప రేణిగుంట ను కలిపే రహదారి (సుబ్బిరెడ్డి కాలేజీ) దగ్గర ప్యాచ్ వర్క్ పనుల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ....రాష్ట్ర రహదారుల మరమ్మతులు, పునర్నిర్మాణం కోసం రూ.290.40 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాకు 15.90 కోట్లు నియోజకవర్గాల వారిగా మంజూరు చేయడం జరిగిందన్నారు. కడపలో మూడు పనులకు రూ 14.70 లక్షలు, రాజంపేటలో మూడు పనులకు రూ 47.95 లక్షలు, కమలాపురంలో 15 పనులకు రూ 119.05 లక్షలు, బద్వేలులో 13 పనులకు రూ 60.26 లక్షలు, ప్రొద్దుటూరులో 12 పనులకు రూ 133.05 లక్షలు, ప్రొద్దుటూరులో 9 పనులకు రూ 138.70 లక్షలు, జమ్మలమడుగులో 46 పనులకు రూ 1012.90 లక్షలు, పులివెందులలో తొమ్మిది పనులకు గాను రూ 70.20 లక్షలు, మొత్తం 110 పనులకు గాను 15.96 కోట్ల రూపాయలను రోడ్ల మరమ్మత్తుల కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో రాష్ట్ర రహదారులు పనులు ఆరు కాగా, జిల్లా రహదారులు 86 మొత్తం 92 రహదారులకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.వచ్చే ఏడాది జనవరి 15 నాటికి జిల్లాల్లోని అన్ని రహదారులను గుంతల రహిత రోడ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ప్రాధాన్యత క్రమంలో ఆయా రోడ్లకు సంబంధించిన పనులను పూర్తి చేస్తామన్నారు.రోడ్ల మరమ్మతులు పూర్తైన తర్వాత సంబంధిత అధికారులు వాటిని పరిశీలించాలని అన్నారు. నిరంతరం అధికారులు పర్యవేక్షణ కొనసాగేలా ఉండాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్?ను దృష్టిలో ఉంచుకుని రహదారుల నిర్మాణంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రోడ్ల మరమ్మతుల విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ సి జి.చంద్రశేఖర్, ఈ.ఈ నాగేశ్వర్ రెడ్డి, డిఇలు ఏఈలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




## ప్రతి శుక్రవారం “ఫ్రైడే డ్రై డే” పై వీడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించండి

### రోగాలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్



**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో**......ప్రతి శుక్రవారం “ఫ్రైడే డ్రై డే” కార్యక్రమం పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ వైద్య సిబ్బందిని అదేశించారు.

శనివారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులతో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రివర్యులు సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ముందుగా దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వెక్టార్ బార్న్ డిసీజెస్, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ (టిబి, లెప్రసీ) ఇమ్యునైజేషన్, అనీమియా, తల్లి బిడ్డ మరణాల రేటు, బిల్డింగ్ స్టేటస్, సిబ్బంది శాతం, ఎన్సిడి ప్రోగ్రామ్స్ పై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించారు. అదే విధంగా కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరోసర్జరీ, డయాగ్నోస్టిక్ బ్లాక్స్, ఎం.ఆర్.ఐ, సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ మిషన్లపై మంత్రి ఆరా తీశారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ వంద శాతం ఆసుపత్రి డెలివరీస్ జరిగేలా చర్యలు తప్పనిసరి చర్యలు తీసుకోవాలని మంత్రి వైద్య సిబ్బంది ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల చాలా వరకు రోగాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. దీనికి సంబంధించి ప్రతి శుక్రవారం “ఫ్రైడే డ్రైడే” అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిఎంహెచ్ఓ మంత్రి దృష్టికి తీసుకొని రాగా ఇంకా పెద్ద ఎత్తున ప్రజల ఈ కార్యక్రమం పట్ల అవగాహన కలిగేలా డిఎంహెచ్ఓ కర్నూలు అనే సోషల్ మీడియాను ఏర్పాటు చేసుకొని ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై 30 సెకన్లు/1 నిమిషం నిడివి ఉన్న వీడియో తయారు చేసి వాటి ద్వారా పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ను మంత్రి అదేశించారు. అదే విధంగా గర్భిణీ స్త్రీలు బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిఎంవివివై అందజేసే ఆర్థిక చేయూత లాంటి కార్యక్రమాలను కూడా ఎఎన్ఎం, ఆశ వర్కర్ల ద్వారా అందరికీ తెలిసేలా చర్యలు మంత్రి పేర్కొన్నారు. నగరంలో దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో చికిత్స కోసం ప్రజలు వస్తుంటారని వారికి మెరుగైన వైద్య సేవలు అందజేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ మంత్రి ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే వాహనాల ఎక్కడపడితే అక్కడ ఆపకుండా ఒక క్రమ పద్ధతిలో వాటిని ఉంచుకునేలా చూడాలన్నారు. అత్యవసర వైద్యసేవలు అందించడంలో అలసత్వం వహించకూడదన్నారు. గర్భిణీలతో పాటు హెచ్.ఐ.వి, టి.బి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు.డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాపై అప్రమత్తంగా ఉండాలని మలేరియా అధికారిని మంత్రి ఆదేశించారు.అనంతరం ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ మంత్రికి వివరించారు.సమావేశంలో డిఎంహెచ్ఓ భాస్కర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ మాధవి, మలేరియా అధికారి నూకరాజు, ఆరోగ్య శ్రీ కోఆర్డినేట్ భాస్కర్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చెంచుల జీవన ప్రమాణాల పెంపుకు పకడ్బందీ సర్వే నిర్వహించండి



## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02 . పల్లె వెలుగు న్యూస్):నల్లమల అటవీ ప్రాంత పరిధిలోని చెంచు గూడెంలలో మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు పకడ్బందీ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో చెంచుల జీవన ప్రమాణాల సర్వేపై సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వెంకట శివప్రసాద్, డిపిఓ జమీవుల్లా, ఆత్మకూరు డిఎల్డిఓ సూర్యనారాయణ, నంద్యాల డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 14 మండలాల్లోని 48 చెంచుగూడెంలలో 2095 కుటుంబాల్లో దాదాపు 8,000 మంది చెంచు గిరిజనులు జీవనం కొనసాగిస్తున్నారని వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు పకడ్బందీ సర్వే నిర్వహించి సమగ్ర వివరాలు సేకరించాలని పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లను ఆదేశించారు. గూడెంలలో పక్కా ఇల్లు, త్రాగునీటి సౌకర్యం, విద్యుత్, రహదారి సౌకర్యం, టాయిలెట్లు తదితర కనీస అవసరాలు, ప్రత్యేకించి రేషన్‌కార్డు, ఆధార్, ఆరోగ్య, కుల ధ్రువీకరణ తదితరాలతో పాటు వారి జీవన చెంచుల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏ ఏ చర్యలు చేపట్టాలి అనే అంశాలపై సమగ్ర వివరాలు సేకరించాలన్నారు. ఇందుకోసం 32 కాలమ్ లతో కూడిన ప్రొఫార్మా అందజేస్తున్నామని సచివాలయ సిబ్బంది 5 మంది గ్రూపుగా వెళ్లి పైలెట్ సర్వే నిర్వహించాలన్నారు. గూడెం ప్రజలతో కలిసిపోయి నెమ్మదిగా వివరాలు సేకరించి పక్కా సమాచారంతో కూడిన నివేదికలు ఈనెల 5వ తేదీలోగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల తాను మూడు గూడెంలను సందర్శించానని నివసిస్తున్న గుడిసెలపై టార్పాలిన్ కప్పుకోవడం, మంచినీటి సౌకర్యం లేకపోవడం, పిల్లలు తల్లిదండ్రుల వెంట అడవుల్లోకి వెళ్లడం, పరిశుభ్రంగా లేకపోవడం గమనించానన్నారు. జిల్లాలో ఇంకా జానాల గూడెం, పెచ్చెరువు గూడెంలకు విద్యుత్ సౌకర్యం లేదన్నారు.




చెంచుగూడెంలలో జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు పక్కా సమాచారాన్ని సేకరించి ఇస్తే చక్కటి డిపిఆర్ తయారుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన. సానియా మీర్జా, ఎస్ ఫాతిమా



జూపాడుబంగ్లా నవంబర్ 2 పల్లె వెలుగు న్యూస్ మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ %ఆ% కాలేజ్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థునులు, ఎస్ సానియా మీర్జా, ఎస్ ఫాతిమా బి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో గెలుపొంది, అండర్19, విభాగంలో రాష్ట్ర స్థాయిపోటీలు కృష్ణాజిల్లాలో నవంబర్ 2 తేదిన జరిగే పోటీలకు జూపాడుబంగ్లా మోడల్ స్కూల్ కాలేజ్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినీలు వాలీబాల్, ఖో ఖో పోటీలకు సెలెక్ట్ అయినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి. రమేష్ తెలిపారు. జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలతో అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఘన విజయం సాధించి ఏపీ మోడల్ స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని. విద్యాపక బృందం కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు. పద్మమ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది,

# కార్తీక మాస పూజలు ప్రారంభం

కొత్తపల్లి: నవంబర్ 02 పల్లె వెలుగు న్యూస్ :శుక్లపాఢ్యమి శనివారం రోజున కార్తీకమాసం ఆరంభం అయింది. దీంతో మండలంలోని సప్తనది సంగమ ప్రాంతంలో ఎగువ పుష్కరఘాట్ వద్ద ఉన్న ఉమా మహేశ్వరాలయంలో కార్తీక మాస పూజలు ప్రారంభం అయ్యాయి. లలితా దేవి అమ్మవారి ముందు ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆకాశదీపోత్సవం నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని, అక్కడే ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేసి, భక్తితో దీపాలు వెలిగించి కార్తీకమాస పూజలను ప్రారంభించారు.

# 80 లక్షలతో 65 కిలో మీటర్ల రోడ్లకు మరమ్మతులు

## రెండవ కోటాతో సంక్రాంతి కి పనులు పూర్తి

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 2 పల్లె వెలుగు న్యూస్ ఆళ్లగడ్డ తాలూకా కు 80 లక్షల రూపాయలతో 65 కిలోమీటర్ల మేర రోడ్లకు గుంతలు పుడ్చే పనులు చేపట్టామని, రెండవ కోట లో 4కోట్లు శాంక్షన్ చేయించుకొని పనులు మొదలు పెట్టి సంక్రాంతికి పూర్తి చేయిస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మిషన్ పార్ట్ హెూల్ ఏపీ ఫ్రీ రోడ్ల గుంతలు పూడ్చే కార్యక్రమం శనివారం ఆళ్లగడ్డ లోని



చింతకుంట నుండి కోవెలకుంట్ల రోడ్డు లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్య అతిధిగా హాజరై రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ అంటే గుంతల రాష్ట్రంగా పేరు గాన్చిందని విమర్శించారు. టిడిపి ప్రభుత్వంలో ఎవరు కూడా ప్రయణ ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుగా రోడ్లకు మరమ్మతులు చేపడు తున్నారని అన్నారు. అందులో భాగంగానే ఆళ్లగడ్డ నుంచి కోవె లకుంట్ల రోడ్డు లోని గుంతలను పూడిపిస్తున్నామని తెలిపారు. అలాగే రెండవ కోటలో 4 కోట్లు శాంక్షన్ చేయించుకొని మిగతా పనులు మొదలు పెడతామని, సంక్రాంతి కి పనులన్నీ పూర్తి చేయిస్తామని అన్నారు. అలాగే ఆళ్లగడ్డ అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నిధులు తెప్పించుకొని ప్రతి ఒక్క పనిని పూర్తి చేసి టిడిపి ప్రభుత్వంలో ఆళ్లగడ్డ ను అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు కౌన్సిలర్ హుస్సేన్ భాష టిడిపి సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి , సిద్దు సత్యం, నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు








# రైతు సంఘము అధ్యక్షునిగా సూర్య నారాయణ



పల్లె వెలుగు న్యూస్ - వెలుగోడు : వెలుగోడు పట్టణ రైతు సంఘము అధ్యక్షులు గా చెలిమళ్ళ సూర్యనారాయణ ను రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనివారం శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి ని రైతు సంఘము నాయకులు వేల్పు నూరు లో కలసి సన్మానించారు. ఉపాధ్యక్షులుగా మిద్దె రహిమాన్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికకు సహకరించిన అందరికి సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలుపారు.

# లార్వాలు వృద్ధిని అరికట్టెందుకు డ్రోన్లతో మందులు పిచికారి చేస్తున్నాం.

## కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 2 పల్లె వెలుగు న్యూస్ మనుషులు వెళ్లలేని ప్రాంతాల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా, నియంత్రించడానికి డ్రోన్లతో మందులు పిచికారి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని వినాయక సాగర్ వద్ద శనివారం డ్రోన్లతో మందును పిచికారి చేసే రెండవ విడత కార్యక్రమాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నగరంలో దోమల నివారణకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. అయితే మనుషులు కూడా వెళ్లలేని ప్రాంతాల్లో ఈ దోమల లార్వాలు వృద్ధి చెందుతున్నట్లు గుర్తించామని అన్నారు. అటువంటి ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా మందులు పిచికారీ చేస్తున్నామని అన్నారు. నిల్వ నీటిలోని దోమ లార్వాలను నాశనం చేసేందుకు ఆయిల్ బాల్స్ వేస్తున్నామని, ప్రతిరోజు సాయంత్రం పాగింగ్ చేస్తున్నామని అన్నారు. ఇలా దోమల పెరుగుదలను నియంత్రించ వచ్చునని అన్నారు. అధికారులు గుర్తించిన దోమల వృద్ధి ఎక్కువగా ఉన్న 32ప్రాంతాలతో పాటు మొత్తం 209 ఎకరాల్లో పైరోసిస్ ఆయిల్ ఎమల్సన్ మందును 1:4 నిష్పత్తిలో పిచికారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 20 ఎకరాల్లో ఈ మందులు చల్లే కార్యక్రమం చేస్తామని అన్నారు. 15 రోజులకు ఒకమారు ఈ స్ప్రేయింగ్ చేస్తున్నామని అన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, సెక్రటరీ అజయ్ తదితరులు ఉన్నారు.



# గుంతల రహిత రోడ్ల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత

## సంక్షేమం అభివృద్ధి సమానంగా ముందుకు తీసుకెళ్తున్నాం మంత్రి సవిత

అనంతపురం చీఫ్ బ్యూరో నవంబర్ 2 పల్లె వెలుగు న్యూస్ గత 5 ఏళ్ళుగా వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో గుంతలుగా మారిన రోడ్లను బాగుచేసే ప్రారంభ కార్యక్రమంలో భాగంగా, శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం పరిధిలో ని తిమ్మాపురం గ్రామం వద్ద రోడ్ల గుంతలు పూడ్చే పనులను అధికారులు, ఎన్.డి.ఏ నాయకులు, కార్యకర్తలతో కలసి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులకు 826 కోట్లు రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేశారని, పెనుకొండ నియోజకవర్గంలో పలుచోట్ల సుమారు రూ.85 లక్షల రూపాయలు నిధులు కేటాయించారని సంక్షేమం అభివృద్ధి సమానంగా తీసుకెళు_న్నామని మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వంలో రోడ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.ఎక్కడ చూసినా గుంతలు దర్శనం ఇస్తున్నామని కనీసం తట్టెడు మట్టి కూడా పోసిన పాపానపోలేదని మంత్రి సవిత. అన్నారు ఈ కార్యక్రమంలో



ఆర్ అండ్ బి అధికారులు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు నేరాలపై అవగాహన కార్యక్రమం

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 2 పల్లె వెలుగు న్యూస్ మహిళా పోలీస్ స్టేషన్ విధులు ఫోక్సో కేసు చట్టాలు,మహిళా సంబంధిత నేరాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్, లోన్ యాప్ మోసాలు, రహదారి భద్రతా నియమాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ జయరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు .జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రానా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ పట్టణంలోని పడకండ్ల స్కూల్ నందు మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణ సీఐ చిరంజీవి టౌన్ ఎస్ఐలు జయప్ప నగీన పాల్పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులతో స్కూల్ ప్రాంగణంలో సమావేశమై డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమంనిర్వహించారు.ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి సీఐ జయ రాములు వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి.. ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని మరియు మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి. మాదక ద్రవ్యాలులేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదు.సోషల్ మీడియాలో పరిచయమయ్యే ఆన్‌లైన్ స్నేహితులను నమ్మవద్దన్నారు.

ఆన్‌లైన్ లో పరిచయమైన స్నేహితులు మీ ఫొటోలు, వ్యక్తిగత సమాచారం ఇవ్వవలసిందిగా డిమాండ్ చేసిన మీ ఫోటోలు/వీడియో లు ఇతర సమాచారం వారితో పంచుకోవద్దని తెలిపారు.

వ్యక్తిగత సమాచారం ఫోటోలు వీడియోలను సోషల్ మీడియాలో ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఏదైనా సైబర్ క్రైమ్ సమస్యలుంటే పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని విధ్యార్థులకు తెలిపారు క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో



తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పడకండ్ల స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# టిడిపి సభ్యత్వంతో... జీవితాలకు భరోసా

**ఎమ్మెల్యే బుడ్డ ఆదేశాల తో సభ్యత్వం నమోదు**

**కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ టిడిపి,**

**టిడిపి నియోజకవర్గ యువ నాయకులు శకునాల శివరామకృష్ణ,**

**ఆత్మకూరు నవంబర్ 2 పల్లె వెలుగు న్యూస్** ప్రతి కార్యకర్తలకు అండగా నిలిచి వారితో పాటు వారి కుటుంబాలకు భరోసా లిస్టు అండగా నిలిచేందుకు టీడీపీ సభ్యత్వం నమోదుకు శ్రీకారం చుట్టడం జరిగిందని టిడిపి సభ్యత్వంతో జీవితాలకు భరోసా అని శ్రీశైలం నియోజకవర్గం యువ నాయకులు శకునాల శివరామకృష్ణ యాదవ్ అన్నారు, శనివారం పట్టణంలోని గాంధీ పార్క్ ప్రాంతంలో శివరామకృష్ణ నాయకులు కార్యకర్తలతో కలిసి సభ్యత్వం నమోదు కార్యక్రమానికిచేపట్టారు, ఈ సందర్భంగా యువ నాయకులు శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు పార్టీ అండ ఉండాలంటే ప్రతి ఒక్కరితో సభ్యత్వం నమోదు చేయాలని ఎమ్మెల్యే బుడ్డ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు, సభ్యత్వం వల్ల భీమా వర్తించడంతోపాటు వారి కుటుంబానికి భరోసనిస్తూ పార్టీఅండగానిలుస్తుందన్నారు, ప్రతి నాయకుడి కార్యకర్త సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి ల ద్యేయమని అన్నారు, సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకురూ, 5 లక్షల ప్రమాద భీమ మృతి చెందిన వెంటనే రూ 10 వేలు అందించడం జరుగుతుందన్నారు, దేశంలో కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ టిడిపి అని అన్నారు, అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డిలు ప్రజల మన్ననలు పొందుతున్నారని



అన్నారు, ఆపదలో ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలవాలన్నదే పార్టీ ధ్యేయమని సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు తిరుపమయ్య,మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు,

## utf ఆధ్వర్యంలో అభినందన సభ ..




బనగానపల్లె పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాల నందు %ఖుఖీ% మండల అధ్యక్షులు ఎన్ ప్రతాప్, జిల్లా ఆడిట్ కన్వీనర్ %ఖ% దస్తగిరి ఆధ్వర్యంలో కొమ్మలపాటి బెన్ను కు %వీ దీ. దీ. ా%. సీటు రావడం పట్ల అభినంద సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్ ప్రతాప్ మాట్లాడుతూ %ఖుఖీ% విద్యారంగం పట్ల స్పృహ కలిగిన సంఘం, విద్యార్థుల అభివృద్ధిని కాంక్షించే సంగం అని కొమ్మలపాటి బెన్నూ ను అభినందించడం జరిగింది. బెన్ను తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే బిడ్డగా, మహోన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. కళాశాలలో విద్యార్థులతో స్నేహపూర్వంగా మెలగాలని, వైద్య విద్యలో మంచి పేరు ప్రతిష్టలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో %ఎ% సుంకన్న, %దీ% సుధాకర్, %జ% కృష్ణయ్య, %ఖ వీ% నాగరాజు, %ఎ% మనోహర, పూజారి శ్రీనివాసులు, కే గోపాల్,, చంద్రశేఖర్, బి లక్ష్మీదేవి, %జీ% విజయ, జాస్మిన్ బీబి మొదలగువారు పాల్గొని అభినందన సభను జయప్రదం చేశారు.

## మహానంది క్షేత్రంలో భక్తుల సందడి



**మహానంది,నవంబర్ 2 పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సందడితో కళకళలాడింది.శనివారం కార్తీకమాసం మొదటిరోజు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాక, కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది భక్తులు మహానందికి తరలివచ్చారు.తెల్లవారుజాము నుంచే భక్తులు కోనేరులలో పుణ్య స్థానాలు ఆచరించి,శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.నాగుల కట్ట,నంది స్తూపం,ధ్వజస్తంభం, ఆలయ పరిసరాల్లో భక్తులు కార్తీకదీపాలు వెలిగించారు.స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు గంటల కొద్ది వేచియున్నారు.



## విజ్ఞాన శాస్త్రంలో జాతీయస్థాయిలో ఎన్నికైన ప్రభుత్వ పాఠశాలలు..




టాటా విండ్ పవర్ మరియు అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పునరుత్పాదక శక్తి వైజ్ఞానిక ప్రదర్శనలో అక్టోబర్ 17 నుండి 19వ తేదీ వరకు జరిగిన 12 రాష్ట్రాలు అనగా ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తమిళనాడు కేరళ గుజరాత్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ పంజాబ్ చత్తీస్గడ్ రాజస్థాన్ బీహార్ ఉత్తర ప్రదేశ్ నుండి సైన్స్ నమూనాలు క్విజ్, పోస్టర్ మేకింగ్ అనే మూడు విభాగాల్లో బనగానపల్లె, అవుకు మండలాల లో గల పాఠశాలలో ఎంపీ యుపిఎస్ వేములపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్ల సింగవరం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల బనగానపల్లి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బనగానపల్లె పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అన్ని రాష్ట్రాల నుండి 70 మంది విద్యార్థులు పాల్గొన్నప్పటికీ గవర్నమెంట్ హై స్కూల్ నుండి క్విజ్ కాంపిటీషన్లో 9వ తరగతి విద్యార్థి సి. బద్రీనాథ్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి 8వ తరగతి విద్యార్థి పోస్టర్ మేకింగ్ లో మూడవ స్థానంలో విజయం సాధించి దేశ రాజధాని ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు గైడ్ టీచర్లు అయిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ జి.వి. శివప్రసాద్, శ్రీ బి. మాధవ స్వామి తెలిపారు. విద్యార్థులు ఎంపిక పట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రామకృష్ణ, గుండ్ల సింగవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐజయ్య, బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి.నాగరాజు విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ టీచర్లు శివప్రసాద్, మాధవస్వామి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈ. బాల ఓబులమ్మ, కృష్ణారెడ్డిలను మరియు ఎంపికైన విద్యార్థులను ప్రశంసించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుండి బద్రీనాథ్, మహిధర్, త్రినాథ్ ,మధు లోహిత, బాలుర ఉన్నత పాఠశాల నుండి రక్షిత, చైత్ర, ధరణి ,మహేశ్వర్ రెడ్డి ,రాకేష్, తేజ ,గుండ్ల సింగవరం పాఠశాల నుండి మధు చందన, మదన ప్రదీప్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనినీ పరిశీలించిన అధికారులు

**మహానంది,నవంబర్ 2( పల్లె వెలుగు న్యూస్**

మహానంది మండలం మసీదుపురం గ్రామంలోని తెలుగుగంగ కాలువ 13 బ్లాక్ నుండి వచ్చే నీటితో చాకిరికుంట నిండి ఎస్సీ కాలనీలల్లోకి నీరు చేరి నీటి కుంటలను తలపిస్తున్నాయి.ఆ నిలిచిన నీరు ముందుకు సాగే విధంగా లేకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వివిధ పత్రికలలో కథనాలు రావడంతో అధికారులు స్పందించారు.శనివారం మహానంది తహశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌల,ఈవోఆర్డి నాగేంద్రుడు,మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్ర మౌళీశ్వర్ రెడ్డి,ఎస్సీ కాలనీ సందర్శించి,వారి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.. ఎస్సీ కాలనీలోని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి,పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ



కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటయ్య,అధికారులు,టిడిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నందిపల్లి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించిన అధికారులు

**మహానంది నవంబర్ 2 పల్లె వెలుగు న్యూస్**

మహానంది

రైతులు సేంద్రియ పద్ధతుల ద్వారా పండించిన పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుందని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు.



శనివారం మహానంది మండలం నందిపల్లి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాండం తోలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు నియంత్రణకు లింగాకర్షణ బుట్టల ప్రాముఖ్యతను గురించి రైతులకు వివరించారు.మిత్ర పురుగులను ఆకర్షించడానికి వరి పొలం గట్ల వెంబడి బంతి మొక్కలు,చామంతి మొక్కలు,నువ్వులు,ఆవాలు లాంటి ఆకర్షక మొక్కలు వేసుకోవాలని అన్నారు.పూల మొక్కల వలన అనేక రకాలైన మిత్ర పురుగులు ఆకర్షించడం వలన పొలంలో జీవవైవిధ్యము పెరిగి పంటను శత్రు కీటకాల బారి నుండి కాపాడు కోవచ్చునని తెలిపారు. బంతి ,చామంతి మొక్కలు పంటకు మేలు కలిగించే సాలెపురుగులను ఎక్కువగా ఆకర్షిస్తాయని అన్నారు.

దీనివలన రసాయన పురుగుమందుల వాడకాన్ని చాలా వరకు తగ్గించుకోవచ్చన్నారు.రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపి ఘన,ద్రవ జీవామృతాలను మరియు వృక్ష సంబంధ కషాయాలను వాడుట ద్వారా రసాయనక పురుగుమందుల వాడకాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరెడ్డి,మహానంది బనానా ఎఫ్.పీ.ఓ సీఈవో ఆదినారాయణ రెడ్డి,డైరెక్టర్ రమణ,గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మీకాంత్,చంద్రశేఖర్,మధు నాగశేఖర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి ,రైతులు పాల్గొన్నారు.

## ముద్దం వన్షిక మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02 పల్లె వెలుగు న్యూస్ :**నంద్యాల పట్టణానికి చెందిన మంత్రి ఫరూక్ సోషల్ మీడియా పీఆర్వో ముద్దం నాగ నవీన్ కూతురు ముద్దం వన్షిక మొదటి పుట్టినరోజు వేడుకలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. చిన్నారి నిండు నూరేళ్లు జీవించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు . ఈ కార్యక్రమం కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వం తీసుకున్న రైతు సంఘం రాష్ట ఉపాధ్యక్షులు హరిబాబు




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 02 .పల్లె వెలుగు న్యూస్ :**రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం (లక్ష రూపాయల సభ్యత్వం) తీసుకోవడం జరిగిందని తెలియజేశారు .. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ హరిబాబును అభినందించడం జరిగింది.

## అయ్యప్పస్వాములకు అన్నదానం చేయడం అదృష్టం- వైకాపా సీనియర్ నేత కాటసాని ప్రసాదరెడ్డి

### అయ్యప్ప స్వాములు అన్నదాన శిబిరం ప్రారంభించిన వైసిపి నేత కాటసాని ప్రసాద్ రెడ్డి

బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వామి అన్నదాన కమిటి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత అన్నదాన శిబిరాన్ని బనగానపల్లె వైకాపా సీనియర్ నేతలు కాటసాని ప్రసాద్ రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డిలు శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా వైకాపా నియోజకవర్గ ఇంచార్జి, అయ్యప్ప గురుస్వామి కాటసాని ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్ళుగా దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి అన్నదాన కమిటి ఆధ్వర్యంలో దీక్ష స్వీకరించిన స్వాములకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాటసాని తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ మండల, అర్ధమండల కాలం ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో అయ్యప్ప మాలలు ధరించిన, అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని, అయ్యప్ప స్వామి దయ ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నారు. అయ్యప్ప ఆశీస్సులతో ప్రతియేటా అయ్యప్పలకు అన్నదానం చేస్తున్నామని,

ఈ శిబిరం మకరజ్యోతి వరకు కొనసాగుతుందని స్వామి దీక్ష స్వీకరించిన వారు ఎవరైనా భిక్ష స్వీకరించవచ్చున్నారు. కార్యక్రమంలో వైకాపా అవుకు మండల ఇంచార్జి కాటసాని తిరుపాలురెడ్డి కమిటీ సభ్యులు మాలాదారులు పాల్గొన్నారు.



## 'అమరన్' టీమ్‌కు రజనీ అభినందనలు..



ప్రిన్స్ శివకార్తికేయన్, సాయి పల్లవి నటించిన నేషన్ ప్రైడ్ బ్లాక్‌బస్టర్ 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఉలగనాయగన్ కమల్ హాసన్, %=%. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు. ఈ సినిమాను ప్రత్యేకంగా వీక్షించిన సూపర్ స్టార్ రజనీకాంత్.. వెంటనే టీమ్‌ని ఇంటికి పిలిపించుకుని అభినందించారు. ఇంకా రజనీ ఏమన్నారంటే..

ప్రిన్స్ శివకార్తికేయన్, సాయి పల్లవి నటించిన నేషన్ ప్రైడ్ బ్లాక్‌బస్టర్ 'అమరన్' (%శూఖ్షితీఖఅ%). రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఉలగనాయగన్ కమల్ హాసన్, %=%. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు. హీరో నితిన్ ఫాదర్ సుధాకర్ రెడ్డి, సిస్టర్ నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేశారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని నమోదు చేస్తూ.. సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. తాజాగా సూపర్ స్టార్ రజనీకాంత్ (%శాబజూవతీ శ్ఖితీ ఝయిఅఅఅఝిత్ష్త%) 'అమరన్' చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించారు.

ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా వీక్షించిన రజనీకాంత్.. సినిమాని నిర్మించిన తన మిత్రుడు కమల్‌హాసన్‌కు ఫోన్ చేసి అభినందించారు. అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని మెచ్చుకున్నారు. అలాగే, హీరో శివకార్తికేయన్, దర్శకుడు రాజ్‌కుమార్, నిర్మాత ఆర్. మహేంద్రన్, సినిమాటోగ్రాఫర్ సాయి లని ప్రత్యేకంగా ఇంటికి ఆహ్వానించుకుని మరీ అభినందించారు. సినిమా కథ, కథనం, యాక్టర్స్ పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వున్నాయని టీమ్ అందరినీ ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమా కోసం పడిన కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని, కంట తడి పెట్టించిందంటూ టీమ్‌ని అభినందించారు సూపర్ స్టార్. ప్రస్తుతం 'అమరన్' యునానిమస్ బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతోంది.

2014లో కశ్మీర్‌లో ఉగ్రవాదులను ఎదురించి వీరమరణం పొందిన తమిళనాడుకు చెందిన ముకుంద్ వరదరాజన్ బయోగ్రఫీగా తెరకెక్కిన ఈ సినిమాలో ముకుంద్‌గా శివ కార్తికేయన్, ముకుంద్ భార్య ఇందు రెబెకా వర్గీస్‌గా సాయి పల్లవి నటించింది. రాజ్‌కుమార్ పెరియసామి ఈ సినిమాను తెరకెక్కించిన తీరుకు అంతా ఫిదా అవుతున్నారు. భారీ పోటీ ఉన్నప్పటికీ ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో టాప్‌లో దూసుకెళుతోంది.

## 'క' సీక్వెల్ పై కిరణ్ అబ్బవరం క్లారిటీ ఇచ్చేశారు



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన 'క' చిత్రం దీపావళి స్పెషల్‌గా విడుదలై బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. దీపావళి విన్నర్‌గా ఈ సినిమాను ట్రేడ్ వర్గాలు సైతం విడుదలైన రెండు రోజులకే డిక్లేర్ చేయడం విశేషం. తాజాగా ఈ చిత్ర సక్సెస్ మీట్‌ని మేకర్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం సంచలన వ్యాఖ్యలు చేశారు.

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన 'క' చిత్రం (%ఖు వీశీజఅవ%) దీపావళి స్పెషల్‌గా విడుదలై బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. దీపావళి విన్నర్‌గా ఈ సినిమాను ట్రేడ్ వర్గాలు సైతం విడుదలైన రెండు రోజులకే డిక్లేర్ చేయడం విశేషం. 'క' సినిమాలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్లుగా నటించారు. దర్శకద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాను రూపొందించారు. 'క' సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. ప్రేక్షకుల నుండి ఈ సినిమాకు వస్తున్న రెస్పాన్స్‌తో కేవలం రెండు రోజుల్లో 13.11 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్‌ని ఈ సినిమా సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో (%ఖు వీశీజఅవ ూబఎఎవం వీవవ్)

హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. 'క' సినిమాకు ఘన విజయాన్ని అందించి ఈ దీపావళికి నాకు పెద్ద పండుగ ఇచ్చారు. మన తెలుగు ఆడియెన్స్ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నాం. థ్యాంక్స్ అనేది చాలా చిన్న మాట. నన్ను గతంలో పక్కింటి కుర్రాడి ఇమేజ్‌తో ప్రేక్షకులు చూశారు. ఇప్పుడు మన ఇంటి అబ్బాయి అని భావిస్తున్నారు. టికెట్స్ కావాలని, ఇంకా థియేటర్స్ పెంచాలనే డిమాండ్ పెరుగుతోంది. సినిమా పరిశ్రమ నుంచి కూడా చాలామంది అప్రిషియేట్ చేస్తున్నారు. అరవింద్ గారు, నాగవంశీ గారు, 14 రీల్స్ రామ్, గోపి గారు వీళ్లంతా శుభాకాంక్షలు తెలపడం సంతోషంగా ఉంది. ఈ నెల 8వ తేదీన మలయాళంలో 'క' సినిమాను రిలీజ్ చేస్తున్నాం. అలాగే తమిళనాట ఉన్న తెలుగు ప్రజలు తమకు షోస్ కావాలని అడుగుతున్నారు. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ అయ్యాక తమిళనాట ఎందుకు రిలీజ్ చేయడం లేదని అంటున్నారు. డిస్ట్రిబ్యూటర్ వంశీ గారిని తమిళనాట షోస్ వేయమని అడుగుతున్నాను. అక్కడి మన తెలుగువాళ్ల కోసం తమిళ వెర్షన్ రిలీజ్ కాకపోయినా.. కనీసం తెలుగు వెర్షన్ కోసమైనా ఒక 5 నుండి 10 షోలు ప్రదర్శించాలని వారిని కోరుతున్నాను.

ఫ్యామిలీస్ అంతా కలిసి మా 'క' సినిమా చూసేందుకు వెళ్తున్నారు. అన్నిచోట్లా హౌస్ ఫుల్స్ కనిపించడం సంతోషంగా ఉంది. ఈ ట్రెండ్ ప్రీమియర్స్ నుంచే మొదలైంది. 'క' సినిమా విజయం నాకు ఈ గౌరవాన్ని తీసుకొచ్చింది. హిట్ కొట్టాడు అనకుండా హిట్ కొట్టేశాము అంటున్నారు. ఇది తమ విజయంగా భావిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెబుతున్నాను. ఒక హీరోగా నాకు ఇంతకంటే ఇంకేం కావాలి. ఇంతమంది ఆదరణ ప్రేమ దక్కుతున్నాయి. ఈ సినిమా ఎంత కలెక్ట్ చేస్తుందా అనేది కాదు, ప్రేక్షకులకు ఎంత చేరువైంది అనే విషయమే ఎక్కువ సంతోషాన్ని ఇస్తోంది. 'క' సినిమాకు తప్పకుండా సీక్వెల్ చేస్తాం. అది కృష్ణగిరి ఊరి ప్రత్యేకతలతో ఉంటుందని అన్నారు.




## యంగ్ చాప్ ఎన్టీఆర్‌కు నారా భువనేశ్వరి ఆశీస్సులపై వైవిఎస్ చౌదరి స్పందనిదే..




నందమూరి ఫ్యామిలీ నుండి కొత్తగా పరిచయం అవుతోన్న జానకి రామ్ తనయుడు ఎన్.టి. రామారావుకు.. హరికృష్ణ సోదరి, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడి భార్య నారా భువనేశ్వరి ట్విట్టర్ వేదికగా ఆశీస్సులు అందించిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్‌తో పాటు, నిర్మాణ సంస్థకు, దర్శకుడు వైవిఎస్‌కు, టీమ్ అందరికీ ఆమె శు భాకాంక్షలు తెలిపారు. నారా భువనేశ్వరి ఇచ్చిన ఆశీస్సులకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దర్శకుడు వైవిఎస్ చౌదరి ఓ లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో..

**"శ్రీమతి నారా భువనేశ్వరిగారి దివ్య సముఖమునకు..**

**అమ్మా..**

నా దర్శకత్వంలో, 'న్యూ టాలెంట్ రోర్స్‌ఏ' సంస్థ తరపున 'నందమూరి' నాల్గవ తరం 'కథానాయకుడు'గా 'నందమూరి తారక రామారావు' (ఎన్.టి.ఆర్)ని పరిచయం చేస్తూ విడుదల చేసిన 'షో రీల్'ని చూసి, మా 'కథానాయకుడు' 'ఎన్.టి.ఆర్'నీ మరియూ నన్నూ అభినందించడం.. మాకెంతో సంతోషాన్ని, మాటల్లో చెప్పలేని అనుభూతిని కలిగించింది, మరెంతో బలాన్ని చేకూర్చింది. 'మా దైవం'గా భావించే 'విశ్వవిఖ్యాత', 'అన్న' 'ఎన్.టి.ఆర్'గారి అభిమానులు ఎప్పుడు ఏ సమస్యతో మిమ్మల్ని చేరినా, వారిని ఎంతో ఆత్మీయంగా, మీ సొంత కుటుంబ సభ్యునిగా చేరదీసి ఆదుకున్న మీలోని 'అమ్మతనం' మేమెప్పటికీ మరిచిపోలేని, మీ ఋణాన్ని ఎన్నటికీ తీర్చుకోలేనిది. అటువంటి మీ చల్లని ఆశీస్సులు, అండదండలు, ఆప్యాయతానురాగాలు.. మా 'కథానాయకుడు' 'నందమూరి తారక రామారావు' (ఎన్.టి.ఆర్)కీ, నాకూ, మా చిత్రానికీ మరియూ మా 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' సంస్థకీ ఉన్నందుకూ.. అవి ఎప్పటికీ ఉండాలని కోరుకుంటున్నాను" అంటూ దర్శకుడు వైవిఎస్ చౌదరి తన సంతోషాన్ని తెలియజేశారు.

**నారా భువనేశ్వరి ఏమని ట్వీట్ చేశారంటే..**

తాజాగా నారా భువనేశ్వరి (%ఛీఱతీఱ ఎష్త్రబఝుఅవంఝుతీఱ%) కూడా సోషల్ మీడియా వేదికగా జానకీరామ్ కుమారుడు ఎన్టీఆర్‌కు శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. "వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో మా రామ్ హీరోగా పరిచయం అవుతున్నాడన్న విషయం తెలిసి చాలా థ్రిల్ ఫీలయ్యా. గర్వంగానూ ఉంది. తెలుగు ఆడియన్స్ హృదయాల్లో మంచి స్థానం సంపాదించుకుంటాడని నమ్ముతున్నా. జానకీరామ్ కొడుకుగా, దివంగత నా సోదరుడు హరికృష్ణగారికి మనవడిగా, లెజెండరీ ఎన్టీఆర్‌గారికి మునిమనవడిగా మా కుటుంబ వారసత్వాన్ని గౌరవప్రదంగా ముందుకు తీసుకెళ్తాడని పూర్తి నమ్మకం ఉంది" అని అన్నారు.

## కూతురు పేరు రివీల్ చేసిన దీపికా..



బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె డైనమిక్ %డ% ఎనర్జిటిక్ స్టార్ రణ్‌వీర్ సింగ్ (%=ఖఅజవవతీ ూఅఅస్త్రష్ట%) జంట సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఆడపిల్ల ఎంట్రీతో దీప్‌వీర్ (%ణవవజూజవవతీ%) కుటుంబంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే ఆ ఫొటోలోని దీపికా తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా షేర్ చేశారు. అలాగే కూతురు పేరును కూడా రివీల్ చేసింది. ఎంతో పవిత్రమైన అర్థం కలిగిన పేరు ఎంతో బాగుందని సెలబ్రిటీల నుండి ఫ్యాన్స్ వరకు అంత సంతోషంగా హార్ట్ సింబల్స్ పెడుతున్నారు. ఇంతకీ దీపికా కూతురు పేరు ఏంటంటే..

దీపికా, రణ్‌వీర్ చేసిన ప్రేయర్ల తర్వాత ఈ పాప జన్మించడటంతో అమ్మాయికి 'దువా పదుకొణె సింగ్' (%ణఋఖ ూఖుఎబఎశీఅవ ూఅఅస్త్రష్ట%) అని నామకరణం చేశారు. దువా అంటే హిందీలో ప్రార్థన అని అర్థం.సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'రామ్ లీలా' చిత్రంలో తొలిసారి దీపికా - రణ్‌వీర్ సింగ్ జంటగా నటించారు. ఈ షూటింగ్ సమయంలోనే వీరు ప్రేమలో పడ్డారు. ఇరు కుటుంబాల అంగీకారంతో 2018లో పెళ్లి చేసుకున్నారు. గతేడాది 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు రణ్‌వీర్.

## హ్యాపి బర్త్ డే 'కింగ్'..




బాలీవుడ్ 'బాద్ షా' షారుఖ్ ఖాన్ (%శాష్త్రుష్త =బన్ష్త ఖష్త్రుఅ%) నేటితో 59 ఏళ్లలో అడుగుపెట్టారు. భారతీయ చిత్ర సీమ ఎప్పటికి గుర్తుండిపోయే సినిమాలని అందించారు షారుఖ్. అత్యంత పేద కుటుంబం నుండి అత్యంత కఠినాత్మకమైన సినీ ఫీల్డ్‌లోకి ఎంటర్ అయినా షారుఖ్ ప్రపంచంలోనే అత్యంత ధనికమైన యాక్టర్‌గా ఎదిగారు. కేవలం యాక్టర్‌గానే కాకుండా గొప్ప మనిషిగా, ఫిలాసఫర్‌గా ఆయనకు ఆయనే సాటి. తనదైన సెన్స్ అఫ్ హ్యూమర్, విట్టినెస్‌తో ప్రపంచ నలుమూలల నుండి కోట్ల అభిమానులను సొంతం చేసుకున్నాడు.

ఇటీవల భారత సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గాను ప్రపంచ ప్రఖ్యాత 'లోకర్నో ఫిల్మ్ ఫెస్టివల్' జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏదైనా సినిమా సెట్‌లో యాక్టింగ్ చేస్తూ చనిపోవాలన్నదే తన కోరిక అన్నారు. డైరెక్టర్ కట్ చెప్పినా.. పైకి లేవకూడదన్నారు. ఇక తాను స్టార్‌డమ్‌ను చాలా గౌరవిస్తానని, దానివల్లే ఫ్యాన్స్ ప్రేమ, ఆదరణ, గుర్తింపు, డబ్బు లభించాయని చెప్పారు. ఇక షారుఖ్ సెన్సాఫ్ హ్యూమర్ గురించి ప్రపంచానికి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తనకు సెన్సాఫ్ హ్యూమర్ ఎక్కువని చెప్పిన షారుఖ్.. ప్రస్తుతం జనాలు సెన్సిటివ్ అయ్యారు, కాబట్టి సెన్సాఫ్ హ్యూమర్ లేకపోవడమే బెటర్ అంటూ విట్టినెస్ ప్రదర్శించాడు.

ఇక షారుఖ్‌తో ప్రేమ గురించి భార్య గౌరీ ఖాన్ మాట్లాడుతూ.. "షారుఖ్ 18 సంవత్సరాల వయసు ఉన్నప్పటి నుంచి నన్ను ప్రేమించాడు. కానీ షారుఖ్ ప్రేమను అంగీకరించడానికి చాలా కాలం పట్టింది. ప్రేమ ఓకే అయిన తర్వాత పెళ్లి ఎలా చేసుకోవాలనే దానిపై వారు చాలా ఆలోచన చేసినట్లుగా తెలిపారు. "మా ఇద్దరి మతాలు వేరు. దీంతో ఇంట్లో వాళ్లు మా ప్రేమను ఒప్పుకోలేదు. రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నాం. ఆ తర్వాత షారుఖ్‌ని మా వాళ్లకి అభినవ్‌గా పరిచయం చేశాను. అభినవ్ అనగానే హిందువు అనుకుంటారని అనుకున్నాను. ఆ తర్వాత తెలిసింది మాది చాలా సిల్లీ మరియు చైల్డిష్ ఆలోచన అని. పెళ్లి తర్వాత నేను మతం మార్చుకుంటానని మా వాళ్లంతా అనుకున్నారు కానీ.. నేను మతం మార్చుకోలేదు. నా మతం మార్చుకోవాలని నాపై షారుఖ్ ఎప్పుడూ ఒత్తిడి తీసుకురాలేదు" అని గౌరీ ఖాన్ తెలిపింది.

## చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్‌కు అనిల్ రావిపూడి సపోర్ట్

చేతన్ కృష్ణ , హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం' . సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సాయి కిషోర్ మచ్చా దర్శకత్వంలో ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. శనివారం స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ విడుదల అనంతరం డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. 'ధూం ధాం' సినిమా ట్రైలర్‌ను నా చేతుల మీదుగా రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ఫుల్ ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కిందనే విషయాన్ని ఈ ట్రైలర్ తెలియజేస్తోంది. ఇండస్ట్రీలోని 80 పర్సెంట్ ఆర్టిస్టులు ఈ సినిమాలో నటించారు. ట్రైలర్ ఆద్యంతం ఫన్ అందించింది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నాను. ప్రొడ్యూసర్ రామ్ కుమార్ నాకు బాగా తెలిసిన వ్యక్తి. డైరెక్టర్ సాయి కిషోర్.. నేను శ్రీను వైట్ల గారి దగ్గర వర్క్ చేసినప్పటి నుంచి పరిచయం. ఆయనలో మంచి ఫన్ టైమింగ్ ఉంటుంది. వీరి ప్రయత్నం సక్సెస్ కావాలి. ఈ నెల 8న సినిమా రిలీజ్ అవుతోంది. మీ అందరి సపోర్ట్ దక్కుతుందని కోరుకుంటున్నాను. 'ధూం ధాం' సినిమా మంచి సక్సెస్ సాధించి మంచి రెవెన్యూ రావాలి. చేతన్‌కు నా బెస్ట్ విశెస్ తెలియజేస్తున్నానని అన్నారు.



## డబ్బింగ్ ఆర్టిస్ట్ ప్రేమ.. ప్రియుడు ఎవరంటే..



దక్షిణాది నటి, ప్రముముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్ రవీనా రవి ప్రేమ పెళ్లికి సిద్ధమైంది. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా తెలిపింది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం సినిమాలకు ఆమె వాయిస్ ఇచ్చింది.

దక్షిణాది నటి, ప్రముముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్ రవీనా రవి ( ప్రేమ పెళ్లికి సిద్ధమైంది. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా తెలిపింది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం సినిమాలకు ఆమె వాయిస్ ఇచ్చింది. అయితే ఇప్పుడు మలయాళ దర్శకుడితో ప్రేమలో ఉన్నట్టు, త్వరలో పెళ్లి చేసుకోనున్నట్లు పేర్కొంది. 'వాలట్టి' అనే మలయాళ సినిమాతో పాపులర్ అయిన దర్శకుడు దేవన్ జయకుమార్‌తో (%ణవఝఅ ఝఝుఎబఝితీ%) ఆమె ప్రేమలో ఉంది. త్వరలో పెళ్లి చేసుకున్నట్లు ఒక ఫోటోను కూడా పంచుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఫ్యాన్స్ ఆమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. త్వరలో పెళ్లి తేదీని కూడా ఈ జోడీ ప్రకటించనుంది



## సల్మాన్‌ఖాన్ మాజీ ప్రేయసి భయానికి కారణం..




అండర్ వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహీంని ఉద్దేశించి బాలీవుడ్ హీరో సల్మాన్‌ఖాన్ (%ఝశ్రీఝఅ ఖష్త్రుఅ%) మాజీ ప్రేయసి సోమీ అలీ (%శాశీఎఱ ూశ్రీఱ%)మాట్లాడారు. అండర్‌వరల్డ్ నుంచి సల్మాన్‌కు గతంలో బెదిరింపులు వచ్చాయని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. "నేను బాలీవుడ్‌లో వర్క్ చేసిన సమయంలో దావుద్ ఇబ్రహీం, చోటా షకీల్ గురించి చాలామంది నటీనటులు మాట్లాడుకోవడం విన్నాను. వీరిలో ఎవరూ ప్రత్యక్షంగా మాట్లాడుకునేవారు కాదు. 'అండర్ వరల్డ్' (%ఖఅఎవతీ షశీతీశ్రీఎ%) అని కోడ్ లాంగ్వేజ్‌లో మాట్లాడుకునేవారు. సల్మాన్‌తో కలిసి గ్యాలెక్సీ నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఓసారి అండర్‌వరల్డ్ నుంచి బెదిరింపు కాల్ వచ్చింది. ఫోన్ ఎవరు చేశారో తెలియదు కానీ.. అతడు మాత్రం బెదిరింపులకు పాల్పడ్డాడు. 'సల్మాన్‌కు చెప్పు.. ఆయన ప్రియురాలిని మేము కిడ్నాప్ చేయనున్నామని" అన్నారు. అతడి మాటలతో నాకెంతో భయం కలిగింది. వెంటనే ఆ విషయాన్ని సల్మాన్‌కు చెప్పాను. ఆయన కూడా కంగారుపడ్డారు. పరిస్థితులు చక్కబడేలా చేశారు. ఆ ఫోన్ చేసిన వ్యక్తి ఎవరో తెలుసుకుందామని ఎన్నోసార్లు ప్రయత్నించా. సల్మాన్‌నూ అడిగా. 'ఈ విషయాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది' అని ఆయన చెప్పారు" అని సోమీ అలీ తెలిపారు.

సోమీ అలీ బాలీవుడ్‌లో 'ఆందోళన్', 'మాఫియా' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. సల్మాన్‌ఖాన్ – సోమీ అలీ ప్రధాన పాత్రల్లో గతంలో ఓ చిత్రాన్ని ప్రకటించారు. చిత్రీకరణ దశలో ఉండగానే ఈ సినిమా ఆగిపోయింది. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే సోమీ – సల్మాన్ ప్రేమలో పడినట్లు అప్పట్లో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ విషయంపై ఓ సందర్భంలో సోమీ స్పందిస్తూ 'సల్మాన్ అంటే నాకెంతో ఇష్టం. సల్మాన్‌కు నా ప్రేమను తెలియజేశా' అని చెప్పారు. కారణాలు తెలీదు కానీ వీరిద్దరూ కొన్నాళ్లకు దూరమయ్యారు.